నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు 13





## భవిష్యత్ తరాలకు

# భారత్ ఫ్యూచర్ సిటీ



- సీఎం రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనానికి శంకుస్థాపన
- గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు శంకుస్థాపన
- ప్రపంచంలోకెల్లా అద్భుతమైన నగరాన్ని నిర్మిస్తాం
- నెలలో మూడుసార్లు ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులను పరిశీలిస్తా
- డిసెంబర్ వరకు స్కిల్ యూనివర్సిటీని ప్రారంభం
- బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు కేంద్రాన్ని ఒప్పించాం
- అభివృద్ధిలో స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలి




కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): ప్రపంచంలో ఉన్న ప్రముఖమైన నగరాల కంటే భారత్ ఫీచర్ సిటీని నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం మీర్ఖాన్పేట్లో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం, కొంగర కలాన్ నుండి ఆమనగల్లు వరకు 330 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐటి పరిశ్రమల శాఖామంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి లక్ష్మణ్ కుమార్ టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎవరి ప్రయోజనం కోసం రోడ్డు నిర్మాణం చేయడం లేదని భవిష్యత్తు తరాల కోసమే రోడ్డు ఫీచర్ సిటీని నిర్మాణం చేస్తున్నామని అన్నారు. మిగతా 2లో

# నందిగామలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

నందిగామ, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 28):

నందిగామ మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా మాజరయ్యారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో 10 అదనపుగదుల నిర్మాణానికి ఆయన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా షాద్నగర్ నుండి విజయలక్ష్మి వరకు పాత రహదారిపై బటర్ ఫ్లై దీపాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, నందిగామ మండల



కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు, కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్ రెడ్డి, నాయకులు సుదర్శన్ గౌడ్, పసుల బుచ్చయ్య, నర్సింహులు, శ్రీకాంత్ గౌడ్, విగ్నేష్ రెడ్డి, సుక్య నాయక్, ఎన్.రవీందర్ గౌడ్, రాజశేఖర్, మంకాల శ్రీశైలం, సాములయ్య, తులసిరాం, బుగ్గోనిగూడ సాలయ్య, బుగ్గ శ్రవణ్, ఎం.గబ్రుచౌహాన్,పి. శ్రీను నాయక్, రూప్ సింగ్, శివగళ్ళ సుమన్, బండారి రాజు ముదిరాజ్ ,పర్వతాలు,ఆకుల జ్ఞానేశ్వర్, ఆవుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్నదొకటి అయినదొకటి..!

- నేతలు ఊహించని రీతిలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు
- రిజర్వేషన్లు విడుదలతో నాయకుల ఆశలు తారుమారు
- నాయకుల వ్యూహాన్ని బెడిసి కొట్టిన రిజర్వేషన్ ప్రక్రియ
- తలలు పట్టుకుంటున్న ఆశావాహులు




**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియ ముమ్మరం చేసింది. గత ఏడాదిన్నర కాలం నుండి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్నికల పర్వానికి మరో అడుగు దూరంలో ఉంది. దీంతో అధికారులు ఎన్నికల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు అధికారులు శనివారం వికారాబాద్ జిల్లా స్థానిక ఎన్నికల రిజర్వేషన్ల కేటాయింపును విజవంతంగా పూర్తి చేశారు. అందులో భాగంగా వికారాబాద్ జిల్లాకు సంబంధించి జెడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్ల ఎన్నికల రిజర్వేషన్లను విడుదల చేశారు. విడుదలైన రిజర్వేషన్ల జాబితాను చూసి నాయకులు, ఆశావాహులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే తప్పకుండా తమకు పదవులు వస్తాయని వెయ్యి కళ్లతో ఎదురుచూసి ఆశలు పెట్టుకున్న నాయకులకు విడుదలైన రిజర్వేషన్లు కోలుకోని దెబ్బతీశాయి. మిగతా 3లో

# రోడ్డు వెడల్పు తగ్గించండి...

- మా జీవితాలను కాపాడండి
- 200 ఫీట్ల రోడ్డును 120 ఫీట్లకు తగ్గించండి
- జేపీసీ చైర్మన్ సతీష్ గుప్తా, కాసుల ఈశ్వర్ గౌడ్




శామీర్పేట,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): "రోడ్డు వెడల్పు తగ్గించండి... మా జీవితాలను కాపాడండి" అంటూ మేడ్చల్ జిల్లా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న బాధితులు ఆందోళనకు దిగారు. జేపీసీ చైర్మన్ సతీష్ గుప్తా, కాసుల ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేశారు. దీంతో రాజీవ్ రహదారిపై కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

**"200 ఫీట్లు ఎందుకు? 120 ఫీట్లు సరిపోతుంది":**

ఈ సందర్భంగా జేపీసీ చైర్మన్ సతీష్ గుప్తా మాట్లాడుతూ, గత ఏడాది నుండి రోడ్డు విస్తరణపై హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ, వివిధ ప్రకటనల ద్వారా విస్తరణ కొనసాగుతుండటంతో బాధితులు భయంతో అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 200 ఫీట్ల రోడ్డు వెడల్పును 120 ఫీట్లకు తగ్గించాలని, భూమి మరియు ఇండ్లు కోల్పోతున్న బాధితులు రోడ్డున పడకుండా ప్రభుత్వం రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మిగతా 3లో

# భవిష్యత్ తరాలకు భారత్ ఫ్యూచర్ సిటీ



**మొదటిపేజీ తరువాయి...** 436 సంవత్సరాల క్రితం కులీకుతుబుషా హైదరాబాదును నిర్మించారని, చెరువులో చేపలు ఏ విధంగా చేరుతాయో నగరంలో ప్రజలు నిండాలని ఆకాంక్షించారని పేర్కొన్నారు. నిజాం ప్రభువు 220 సంవత్సరాల క్రితం సికింద్రాబాద్ ను నిర్మించడంతో జంట నగరాలుగా రూపుదిద్దుకున్నాయని అన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి హైటెక్ సిటీ ఔటర్ రింగ్ రోడ్డు లను నిర్మించి హైదరాబాదును అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. నేడు తెలంగాణ ఫార్మా లో ప్రపంచంలో పోటీ పడుతుందని తెలిపారు ఆనాటి నాయకులు చేసిన అభివృద్ధి స్ఫూర్తి నింపిందని అన్నారు. జపాన్, సింగపూర్ దుబాయ్ నగరాలకు తలమానికంగా మన భారత ఫీచర్ సిటీని ఏర్పాటు చేసుకొందామని సీఎం పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం ప్రపంచ చర్చించుకోవాలని, ఫ్యూచర్ సిటీతోపాటు, స్కిల్ యూనివర్సిటీ, వైద్యశాలలు, అంతర్జాతీయ విద్యాసంస్థలు, నివాస యోగ్యానికి నిర్మాణాలు, ఉద్యోగ ,ఉపాధి కోసం పరిశ్రమలు, అద్భుతమైన క్రికెట్ స్టేడియం ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఏఐతో సిటీని నిర్మాణం చేపడతామని అన్నారు.

★గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుతో అద్భుతమైన రవాణా వ్యవస్థ

ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు ఔటర్ రింగ్ రోడ్డు, రావిర్యాల టాటా ఇంటర్ ఇంటర్ చేంజ్ నుండి రీజనల్ రింగ్ రోడ్డు ఆమనగల్లు వరకు రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ రోడ్డును నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దీనితోపాటు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ శంషాబాద్ నుండి ప్రత్యేక మెట్రో రైల్వే కారిడార్ ను సర్వీస్ రోడ్లను నిర్మాణం చేపట్టడం జరుగుతుందని సీఎం తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుండి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు కేంద్రం నుంచి మంజూరు అనుమతి పొందామని, ఫ్యూచర్ సిటీ నుండి బెంగుళూరును కలుపుతూ మరొక రోడ్డును నిర్మించడం జరుగుతుందని అన్నారు. చెన్నై నగరం వరకు బుల్లెట్ ట్రైన్ ఉంటుందని సీఎం తెలిపారు. అత్యంత ఉన్నతమైన ఫార్చ్యూన్ 500 కంపెనీలను నగరానికి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం వివరించారు. ఫ్యూచర్ సిటీకి దగ్గరలో హై టెన్షన్ వైర్లను తొలగి తొలగించే విధంగా దానికి బదులు అండర్ గ్రౌండ్ ద్వారా విద్యుత్తు సరఫరాకు ఏర్పాటు చేస్తామని అన్నారు.

★రైతులకు ఎక్కడ నష్టం కలిగించం★

గొప్ప మనసుతో రైతులు భూమిని ఇచ్చారని వారికి ఎక్కడా అన్యాయం చేయకుండా ఒకే దగ్గర అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్లాట్లు ఇవ్వడం జరిగిందని రైతుల కుటుంబాలలో ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అటాయించే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఫ్యూచర్ సిటీపై రాజకీయం చేయడం తగదని,నాకు భూములు ఉన్నాయని రియల్ ఎస్టేట్ కోసమే రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించడం మంచిది కాదని అన్నారు భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ఫ్యూచర్ సిటీని నిర్మాణం చేపడుతున్నామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు.

డిప్యూటీ సీఎం బట్టి మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేనటువంటి దేశ భవిష్యత్తు కోసం ఫీచర్ సిటీని నిర్మిస్తామని, ఏ నగరంలో లేని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫ్యూచర్ సిటీ నుండి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్, బెంగళూరు, చెన్నైకి బుల్లెట్ ట్రైన్ ఏర్పాటుచేసి ప్రపంచంలోని ప్రజలు భవిష్యత్తు నగరం ఫ్యూచర్ సిటీ అనే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

★మంత్రి శ్రీధర్ బాబు★

కొత్త యుగానికి, కొత్త బాటలు వేసే పక్క ప్రణాళిక ప్రణాళిక బద్ధమైన నిర్మాణం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనాన్ని నిర్మాణం చేపడుతున్నారని, ప్రపంచం తెలంగాణ వైపు చూసే విధంగా కొత్త నగరాన్ని నిర్మించాలని ప్రజా ప్రభుత్వం కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. దేశంలో ప్లాన్ ప్రకారం చండీగఢ్ నగరం ఉండేదని దానికంటే భిన్నంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపడతామని మంత్రి వివరించారు. రీజినల్ రింగ్ రోడ్ వరకు ఏర్పాటు చేసే రేడియల్ రోడ్డును అనుసంధానం ద్వారా వాణిజ్య వ్యాపార సముదాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్యం లేని నగరంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేస్తామని తెలిపారు. ఇందులో ప్రజల భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, మనోహర్ రెడ్డి, యుఎఫ్ ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీలు దయానంద్, బల్మూరు వెంకట్, ఎఫ్‌సిడిఎ కమిషనర్ శశాంక, చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఛలో అచ్చంపేల్ జనగర్జనకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చి 22నెలలు గడుస్తున్నా గత ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో ఆదివారం అచ్చంపేట్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఛలో అచ్చంపేట్ బిఆర్ఎస్ జన గర్జన సభకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విచ్చేయనున్న సందర్భంగా తలకొండపల్లి మండల సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి మాజీ జడ్పిటీసీ, ఉప్పల చారిట్రబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు భారి కాన్వాయ్‌తో తరలి వెళ్ళారు. ఈ సందర్బంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు 2500, వృద్ధులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి 1తులం బంగారం, రైతు భరోసా 12000, విద్యార్థులకు స్కూటీ, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యాభరోసా కార్డులో అమలు చేసేవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరుపున నిరంతరం పోరాడుతుందన్నారు. నేటి నుండి కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమానికి బిఆర్ఎస్ శ్రీకారం చుట్టనుందని వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్, మాజీ జడ్పిటీసి నర్సిహ్మా ముదిరాజ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యాక్షులు గోపాల్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యాక్షులు కుమ్మరి శంకర్, బిఆర్ఎస్ నాయకులు జ్యోతయ్య, నూకం వెంకటయ్య, వెంకటయ్య, రఘు, కటికల శేఖర్, శ్రీశైలం, ఇమ్రాన్, యాదయ్య, తుమ్మ రమేష్, లక్ష్మణ్‌నాయక్, రవి, దశరథం, లింగంగౌడ్, చంద్రయ్య, నరోత్తంరెడ్డి, బాలకుమార్‌గౌడ్, వెంకటయ్య, బిఆర్ఎస్ కార్యక్తలు, నాయకులు, పాల్గోన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న దేవీదసరా శరన్నవరాత్రోత్సవాలు

- మాడ్గులలో దుర్గామాత ఉత్సవమండపం ఎదుట భక్తులకు అన్నప్రసాద వితరణగావించిన బత్తుల హేమలతశ్రీనివాస్‌రెడ్డి దంపతులు
- అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన మాజీ ఉపసర్పంచ్, ఏఎంసి డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు, భక్తులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మాడ్గుల మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపంలో శనివారం 6వరోజు అమ్మవారు లలితాత్రిపుర సుందరిదేవి ఆలంకారంలో భక్తులకు దర్శమివ్వగా పెద్దమాడ్గులకు చెందిన బత్తుల హేమలతశ్రీనివాస్‌రెడ్డి దంపతులు, విగ్రహ దాత మంచని కరుణాకర్ గుప్తా కుటుంబ సభ్యులు, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేత , స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దమాడ్గులకు చెందిన బత్తుల హేమలతశ్రీనివాస్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు రామకృష్ణ, సురేష్ డేరంగుల కృష్ణ, ఈశ్వర్, నూనె పర్వతాలు, బావండ్లపల్లి నర్సింహ్మా, గ్రామస్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామంలో దేవీదసరాశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా దుర్గామాత మహాఛండీ అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా ఉత్సవకమిటి సభ్యులు, దుర్గామాత మాలధారణ భక్తులు, గ్రామస్థులతో కలిసి అమ్మవారికి బిజెపి నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దీక్షా భక్తులు యాచారపు కాటంరాజు గౌడ్, మురుపోజు లక్ష్మణాచారి, యాచారపు బిక్కుగౌడ్, మురుపోజు ఐశ్వర్ చారి, యాచారపు సందీప్‌గౌడ్, మొకురాల మయాచారి, దండు కార్తీక్ గౌడ్, యాచారపు సిద్దు గౌడ్, యాచారపు మణికంఠ గౌడ్, మొకురాల శివచారి తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-2 ఉద్యోగాలు సాధించిన అన్నాదమ్ములు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నాదమ్ములు గ్రూప్-2 ఉద్యోగాలు సాధించారు. ఈమేరకు ఆదివారం వెలువడ్డ గ్రూప్-2 ఫలితాల్లో నాగిల్ల గ్రామానికి చెందిన కంచనపల్లి చంద్రయ్య లచ్చమ్మల కుమారుడు కంచనపల్లి సురేష్ అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా, అదేవిధంగా కంచనపల్లి నర్సింహ్మా, వెంకటమ్మ దంపతుల కుమారుడు కంచనపల్లి ఆనంద్ డిప్యూటీ తాహసిల్దార్‌గా ఉద్యోగాలు సాధించారు. వీరిద్దరూ ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల కుమారులు. కాగా వీరి కుటుంబం వ్యవసాయం, గీత వృత్తిపై ఆదారపడ్డ పేద కుటుంబమైనప్పటికి చిన్నతనం నుండే ఇద్దరు అన్నాదమ్ములు ఎలాంటి దురలవాట్లకు లోనుకాకుండ క్రమశిక్షణ, పట్టుదలతో పోటీపడి విద్యాభ్యాసం పూర్తిచేసి ఉన్నత ఉద్యోగాలు సాధించినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నాదమ్ములు గ్రూప్-2 ఉద్యోగాలు సాధించడం పట్ల నాగిల్ల గ్రామస్థులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు సురేష్, ఆనంద్‌లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అనుకున్నదొకటి అయినదొకటి..!

*మొదటిపేజీ తరువాయి...*
ఇందులో జనరల్ కేటగిరీలో ఆశలు పెట్టుకున్న వారికి బీసీ కేటగిరీ, బీసీ కేటగిరిలో ఆశలు పెట్టుకున్న వారికి ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు. ఎస్సీ కెటగిరీలో ఆశలు పెట్టుకున్న ఆశావాహులకు జనరల్ కేటగిరిలుగా రావడంతో నాయకులు ఆశలు తారుమారు అయ్యాయి. ఈ రిజర్వేషన్‌లను చూసి ఎంతో ఆశగా ఎదురుచూసే నాయకులు నిరాశచెందుతున్నారు. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే వ్యూహాలు రచించుకొని గ్రామీణ ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు చేస్తూ ఆర్థికంగా జేబులోంచి ఖర్చు పెడుతూ ప్రజల్లో తమ ప్రతిష్టను నిలబెట్టుకుంటూ ఎక్కడ లోటి పాటు రాకుండా ఇన్నాళ్లు ముందుకు సాగారు. అంతేకాకుండా అగ్ర నాయకుల చుట్టూ తిరుగుతూ టికెట్ల విషయంలో తేడా రాకుండా జాగ్రత్త పడ్డారు. ముఖ్య నేతలు తమవైపే ఉన్నారంటూ రిజర్వేషన్లు మనకు అనుకూలంగా వస్తే ఇక మనకు పదవి తప్పకుండా వరిస్తుందని అనుకునే తరుణంలో వారిని రిజర్వేషన్లు కోలుకోలేని దెబ్బతి తీసింది. దీంతో నాయకుల వ్యూహం అంతా తారుమారు కావడంతో ఈ ఎన్నికల్లో ఎలా ముందుకు సాగాలి ఎవ్వరికి మద్దతు ఇవ్వాలి అని ఆలోచనలో పడ్డారు. మరి కొందరు నాయకులు తమకు అనుకూలంగా రిజర్వేషన్‌లు రానప్పటికి మన మనిషికి మద్దతు ఇచ్చి గెలుపించుకొని మనమే చక్రం తిప్పే ప్రయత్నం చేద్దామనే ఆలోచనలో మరికొందరు నాయకులు ఉన్నారు. ఏది ఏమైనా వికారాబాద్‌లో మాత్రం నాయకుల ఊహకందని విధంగా రిజర్వేషన్లు విడుదల కావడంతో ఆశావాహుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. మున్ముందు వికారాబాద్‌లో రాజకీయ పరిణామాలు ఎలా ఉండబోతాయో వేచి చూడాల్సిందే...

# ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలి..

- ఆధ్యాత్మికవేత డాక్టర్ భాస్కర్ యోగి
- పాబండ రామలింగేశ్వర అమ్మవారి సన్నిధిలో ఘనంగా హెూమం
- దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మ యొక్క గొప్పతనం విశిష్టత గురించి సాగిన భాస్కర యోగి సత్సంగం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)
కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్లికిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారి సన్నిధిలో భవాని దీక్ష చేపట్టిన ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, హరికృష్ణ, సాయికిరణ్, రవి, ముకుంద, మహేందర్, రాములు ఆధ్వర్యంలో ఘనంగా చండీ హెూమం నిర్వహించడం జరిగింది. అనంతరం దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా భవాని భక్తులకు ఉద్దేశించి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ భాస్కరయోగి వారిచే సత్సంగం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వక్త డాక్టర్ భాస్కరా యోగి మాట్లాడుతూ.. ఈ ప్రపంచాన్ని సృష్టిని కాపాడే అమ్మలగన్న అమ్మ కనకదుర్గమ్మ మనం భక్తితో ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్పకుండా మంచి జరుగుతుంది. ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు అని అన్నారు. ప్రపంచ మానవాళికి సుభిక్షంగా ఉన్నామంటేనే ఈ అమ్మ అలాంటి అమ్మని అందరూ పూజిస్తే తప్పకుండా మంచి జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీంరెడ్డి, ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షులు బిజెపి జిల్లా నాయకులు చంద్రలింగం, శ్రీశైలం, మల్లేష్, బాల్రెడ్డి, భవాని దీక్ష దారులు, పరిగి బాహార్ పెట్, మరియు శివారెడ్డిపల్లి, పిరంపల్లి, కామన్ పల్లి, కుల్కచర్ల, ఘనపూర్ స్వాములందరు పాల్గొన్నారు.


భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న భాస్కరాయోగి

# సాయిరాం కాలనీని అభివృద్ధి చేయండి...

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు...



**పరిగి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28).** పరిగి పట్టణంలోని సాయిరాం కాలనిని అభివృద్ధి చేయాలని కోరుతూ ఆదివారం కాలని వాసులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలని వాసులు మాట్లాడుతూ....సాయిరాం కాలనీలో 15 ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని కాలనీలో అంతర్గత సిసి రోడ్లు లేక కంకర తేలి తీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా అధ్వానంగా ఉందని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి వానాకాలంలో కొత్తచెరువు వరద నీటికి కాలనీలో సగానికి పైగా ఇండ్లు జలదిగ్భంధంలో ఉంటున్నాయన్నారు. వరద తగ్గేవరకు ఇళ్ల నుంచి బయటికి వెళ్లలేని దుస్థితిలో ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తచెరువు నుంచి వచ్చే అలుగు కాలువను సీసీ తో ఎత్తు నిర్మించితే తప్ప కాలనీకి వరద ముప్పు తప్పదు అన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే టి.రాంమ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...సిసి రోడ్లు వేసి, వరద నీరు కాలనీలోకి రాకుండా చర్యలు చేపడుతానని వెంటనే కాలనీలోని సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏజాజ్, సాయిరాం కాలనీ అధ్యక్షులు కిషన్ నాయక్, పెద్దలు దుర్గాప్రసాద్, పోతే దార్ మదన్మోహన్ చారి, శ్రీనివాస్ రెడ్డి, ఠాగూర్, శ్రీనివాస్, పోతే దార్ బ్రహ్మం, బస్వరాజ్, రాఘవేందర్ , రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు...

- పెనాల్టీ విధించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ హర్ష చౌదరి
- రూరల్ సిఐ నగేష్

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):**
తాండూర్ రూరల్ పోలీస్ స్టేషన్ కరణ్ కోట్, బషీరాబాద్, యాలాల, పెద్దెముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం సేవించి వాహనాలు నడిపిన 42 మందిపై కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారికి జరిమానా విధించినట్టు సీఐ నగేష్ తెలిపారు. కరణ్ కోట్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 10 మందికి 17వేల రూపాయలు, యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 మందికి గాను 23,500, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడుగురికి 12,500, పెద్దెముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పదిమందికి 16 వేల రూపాయలను పెనాల్టీ కట్టించడం జరిగిందని పేర్కొన్నారు. మైనర్ బాలురుల కు, వాహనాలు ఇచ్చిన మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ప్రజలకు సూచించారు.



# రోడ్డు వెడల్పు తగ్గించండి...




*మొదటిపేజీ తరువాయి...* అదనంగా కోల్పోతున్న భూమికి బదులుగా భూమి ఇవ్వాలని, ప్రస్తుతం వ్యాపారం చేసుకుంటున్న కుటుంబాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

**తగిన న్యాయం చేయాలని డిమాండ్:**
ప్రభుత్వం వెంటనే బాధితులకు తగిన న్యాయం చేయాలని జేఏసీ చైర్మన్ సతీష్ గుప్తా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దయాసాగర్, సూర్య ప్రకాశ్ రెడ్డి, సుభాష్ గౌడ్, మల్లేష్ గౌడ్, విక్రమ్ గౌడ్ తదితర బాధితులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు....

పరిగి. మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 28). పరిగి మున్సిపల్ పట్టణం లోని బీసీ కాలనీలో బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూలతో బతుకమ్మను తయారుచేసిన మహిళలు కాలనీలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మ పాటలకు మహిళలు పిల్లలు నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మను వాగులో నిమజ్జనం చేశారు.





# ఆపదలో అండగా సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 28):
భర్తను కోల్పోయి ఏ ఆధారమూ లేకుండా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దాసరి శివమ్మకు సాయం అందించి సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆదర్శప్రాయంగా నిలిచిందని టీయుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి వెంకట్‌రాంరెడ్డి తెలిపారు. ఘట్ కేసర్ మండల ప్రెస్ క్లబ్ విలేకరుల విజ్ఞప్తి మేరకు ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.20 వేల విలువగల చెక్కును టీయుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి వెంకట్‌రాంరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తూనే, సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు ఆదర్శప్రాయులని వెంకట్‌రామ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదల కోసం అండగా నిలుస్తున్న సన్‌రైజ్ ట్రస్ట్ సభ్యులు అభినందనీయులని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుందర్‌రావు, కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు వీరారెడ్డి, దేవేందర్, రామయ్య, అయిలయ్య, బంగారుబాబు, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా సంయుక్త కార్యదర్శి గోవింద్‌రాజ్, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహ్మా, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, సభ్యులు కేతం రమేష్, భూపాల్, నామాల శ్రీనివాస్, గుర్రం రమేష్, లంబ రాజు, నర్సింగరావు, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాచండీ దేవి అలంకరణలో





మహేశ్వరం,మేజర్ న్యూస్(సెప్టెంబరు 28): శ్రీ శివగంగ రాజా రాజేశ్వర స్వామి దేవస్థానము శ్రీ రాజారాజేశ్వరిదేవి శరన్నవరాత్రోత్సవములో భాగంగా ఆదివారం ఏడవ రోజున శ్రీ మహాచండీ దేవి అలంకరణ లో అమ్మవారు దర్శనం ఇచ్చారు ఉదయం 5:30 గంటలకి సుప్రభాత సేవ , పంచామృతభిషేకం . సహస్రనామార్చన , శ్రీ మహాచండీ దేవి హోమం మంత్రం పుష్పం తీర్థ ప్రసాద వితరణ .హోమపూజ కార్యక్రమం లో ఆలయ చెర్మన్ అల్లే కుమార్ దంపతులు, అన్న దాతలు కాత్రవత్ లోకేష్, సబితా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు మోదీని రాకేష్ , వెంకటేష్ ,దినేష్ ,బాలయ్య , మల్లేష్ , కారొళ్ల చందు, యాదగిరి, అర్చకులు వీరేశం రాజు ఆలయ ఈఓ మురళి కృష్ణలు పాల్గొన్నారు

# బీసిలపై రెడ్డి జాగృతి కుట్ర – బీసి జేఏసి నేతల నిరసన




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 28): స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా ప్రభుత్వం బీసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇచ్చిన జివోను వ్యతిరేఖిస్తూ రెడ్డి జాగృతి సంస్థ హైకోర్టును ఆశ్ర యించడంతో షాద్‌నగర్ బీసి జేఏసి నేతలు ప్లకార్డులతో తమ నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని ముఖ్య కూడలిలో షాద్‌నగర్ బీసి జేఏసి నేతలు రెడ్డి జాగృతి సంస్థ నిర్ణయానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీసి జేఏసి నేతలు మాట్లాడుతూ ఈడబ్లూఎస్ కోటా కింద విద్యా ఉద్యోగాల్లో పది శాతం పెంచినపుడు ఎప్పుడు బీసిలు దానిని వ్యతిరేఖించలేదన్నారు. కాని కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వస్తే రెడ్డి జాగృతి సంస్థ కోర్టుకు వెళ్లడంపై ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రెడ్డి జాగృతి సంస్థ కోర్టులో వేసిన పిటీషన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసిలకు విద్య, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సమాజంలో రెండు వర్గాల మద్య తగాదాలు పెట్టేలా ముందుకు పోతున్న రెడ్డి జాగృతి సంస్థను నిషేదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసి జేఏసి బహుజన నేతలు టిజి శ్రీనివాస్, రవీంద్రనాథ్, అర్జునప్ప, నర్సింలు గౌడ్, కరుణాకర్, చంద్రశేఖరప్ప, వెంకటేశ్, శంకర్, శ్రీను, నర్సింహులు, నరేశ్, రామలింగం, శేఖర్ గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సన్మానించిన టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 28 ) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ ఖాన్ పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అధారిటీ భవన్ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణం పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మర్యాదాపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,గిరిజన మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28) : ఇటీవల విద్యా రత్నా పురస్కార అవార్డు పొందిన తాళ్లపల్లి గూడ గ్రామానికి చెందిన డాక్టర్ సుంకె కోటప్ప భిక్షపతి దంపతులను వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మండల అద్యక్షుడు కొత్తూరు శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి జక్క హరీష్ మాట్లాడుతూ.. డాక్టర్ భిక్షపతి విద్యారంగంలో నిరుపేద కుటుంబాలకు చెందిన అనేక మంది విద్యార్థులకు ఎన్నో సేవలు చేశారని, ఆయన సేవలను గుర్తించి విద్యారత్నా అవార్డు రావడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్‌లో భిక్షపతి సమాజానికి మరెన్నో విలువైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి, జన సందేశ్ ఫౌండేషన్ చైర్మెన్ లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకట రెడ్డి, జక్క నాగభూషణ్, పరమేష్, ఈశ్వరప్ప, బకున రాజప్ప, నూతల రాజు, సతీష్, రాజేశ్వర్, పెంటప్ప, కడియాల పరమేశ్వరి, అక్షిత, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ కి ఘనస్వాగతం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 28) : బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ఇబ్రాం శేఖర్‌కి ఆదివారం తుర్కయంజాల్‌లో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇబ్రహీం పట్నంలోని భారత్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభకు వెళ్తూ తుర్కయంజాల్‌లో ఇబ్రాం శేఖర్ కాసేపు ఆగారు. బీఎస్పీ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు వద్దిగళ్ల బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బెహెన్ జీ కుమారి మాయావతి ఆశీస్సులతో తెలంగాణలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. బహుజనవాదులంతా ఏకమై, రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ స్టేట్ కో ఆర్డినేటర్ అంతర్‌సింగ్, స్టేట్ కో ఆర్డినేటర్ బాలయ్య, జిల్లా కార్యదర్శి గ్యార మల్లేశ్, నాయకులు లపంగి రాజు, రమణ, శ్యామ్, రంజిత్, కుమార్, జానీ, సురేష్, రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో జయభేరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పల్లపు శంకర్, కే లక్ష్మీనారాయణ ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయభేరి కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దుర్గామాత దీవెనలతో శ్రీరామ కాలనీ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడ హరికృష్ణ, మారుతి, జయభేరి యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్, గోవర్ధన్ రెడ్డి, భాస్కర్, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి ఉన్నారు.

# బంధువుల కుటుంబాన్ని పరామర్శ



కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 28):కందుకూరు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన అండె నర్సింహారెడ్డి కుటుంబాన్ని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరామర్శించారు. గత కొన్ని రోజులు ఆనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణిండంతో ఆదివారం అంత్యక్రియలు జరిపారు. వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అండెం అంజిరెడ్డి, కిషన్‌రెడ్డి,జనార్ధన్‌రెడ్డి, సత్తార్ వెంకట్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, పేట రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# యువజన సంఘం నూతన కమిటీ



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): మండలంలోని కందుకూరు గ్రామ మహారాజుల కాలనీ నవయుగ యువజన సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమ్మగల్ల ఉదయ్ కిరణ్, ఉపాధ్యక్షులు కోడిగంటి శ్రీకాంత్,కొమ్మగల్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శులు కె.రాకేష్, కోడిగంటి అనిల్,కోశాధికారి కొమ్మగల్ల గిరి, కార్యదర్శులు కె.ప్రవీణ్, కె. అనిల్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కృష్ణ,రాజు, విష్ణు, గిరి,కృష్ణ, చెన్నకేశవులు, మహి,పాండు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరుతున్న ముర్షధ్ ( మురళి)

**- బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:28): మండల పరిధిలోని ఎది ర గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి తన సొంత గూటికి చేరుతున్న ట్టు మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. మురళి మాట్లాడుతూ నేను గతంలో బి జే పి పార్టీ తరపున చురుకుగా పని చేస్తున్న నని కొన్ని అనివార్య కారణాల వల్ల నేను ఈ మధ్య కాలంలో బి జే పి పార్టీ నీ వీడి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరానని ఆయన తెలిపారు. నన్ను ఎవ్వరూ బలవంతం చేయలేదని ఆయన తెలిపారు. నేను నా వెంబడి ఉన్న కార్యకర్తలతో మళ్లీ బి జే పి పార్టీ లో చేరుతున్నని మురళి తెలిపారు.

## వికారాబాద్ జిల్లా జెడ్పీ ఛైర్మెన్ రేసులో

# రంగంలోకి పలువురు హేమాహేమీలు...

● బీసీ రిజర్వేషన్ ఖరారు కావడంతో రంగంలోకి ఇద్దరు గౌడ్‌లు, పలువురు. ● పాత మిత్రులు ప్రస్తుత ప్రత్యర్థులుగా మారనున్న ఇద్దరు గౌడ్స్.





కాంగ్రెస్ పార్టీ నుంచి మురళీకృష్ణ గౌడ్, డాక్టర్ సంపత్.



బిఆర్ఎస్ పార్టీ నుంచి నాగేందర్ గౌడ్.

**తాండూరు, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 28):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా వికారాబాద్ జిల్లా బీసీ సామాజిక వర్గానికి జిల్లా పరిషత్ స్థానం కేటాయించడం తో ఆయా రాజకీయ పార్టీల్లో ఎన్నికల వాతావరణం ప్రారంభమయ్యింది. జీడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ,సర్పంచ్ లకు రెండు రోజుల క్రితం ప్రభుత్వం రిజర్వేషన్ లు ఖరారు చేసిన విషయం తెలిసిందే.వెనువెంటనే కొందరు కోర్టులో కేసులు వేయడంతో తాత్కాలికంగా బ్రేక్ పడుతున్నది అని ప్రచారం జరుగుతున్న ప్రభుత్వం మాత్రం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడానికి సర్వం సిద్ధంగా ఉంది.నేడు సాయంత్రం కానీ రేపు కానీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నట్లు బలంగా ప్రచారం అధికార వర్గాల నుండి వెలువడుతుంది.దీంతో ఆయా పార్టీలు ముందుగానే అభ్యర్థుల వేట మొదలు పెట్టింది.ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీ ల నుంచి గట్టి పోటీ ఉండనుంది.బీజేపీ ఇతర పార్టీల వారు పోటీలో ఉన్న నామమాత్రంగా అని చెప్పవచ్చు.
ముఖ్యంగా గత పదిహేను సంవత్సరాలుగా కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందినటువంటి అభ్యర్థుల మధ్య పోటీ ఉండడం వల్ల బీసీ సామాజిక వర్గానికి సంబందించిన నాయకులు ఎవరు చర్చల్లోకి రాలేదు.ముఖ్యంగా గతంలో జిల్లా పరిషత్ ఛైర్మెన్ గా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో పేరు సంపాదించిన మాజీ హెూమ్ శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ తర్వాత 93 బీసీ కులాలను కలుపుతూ బీసీ నాయకునిగా ఎదిగిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,ఉమ్మడి జిల్లాకు జెడ్పీ ఛైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించారు.తర్వాత సుమారు 15 సంవత్సరాల తర్వాత మళ్లీ జిల్లా పరిషత్ స్థానం బీసీలకు అనుకూలంగా మారడం తో జిల్లా వ్యాప్తంగా బాగా చర్చ సాగుతుంది.ముఖ్యంగా అధికార పార్టీ కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షం ఐన బిఆర్ఎస్ పార్టీల మధ్యనే పోటీ ఉంటుందని చెప్పవచ్చు.ఆయా పార్టీలకు చెందిన పార్టీ పెద్దలు ఇప్పటికే తమతమ వ్యక్తులను రంగంలోకి దింపడానికి సిద్ధం చేసినప్పటికిని ఆయా పార్టీల్లో పోటీ చేసే వ్యక్తులు పెరిగిపోవడంతో పార్టీ పెద్దలు ఆచితూచిగా అడుగు వేస్తున్నారు.ఎన్నికల్లో నిలబడడానికి ప్రజాబలం తోపాటు ఆర్ధిక బలం ఉన్నవారిని ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా అధికార పార్టీలో తాండూరు ప్రాంతం నుంచి జిల్లా లైబ్రరీ ఛైర్మెన్‌గా పనిచేసిన మురళీకృష్ణ గౌడ్,డాక్టర్ సంపత్ కుమార్‌ల పేర్లు వినిపిస్తున్నాయి.
తాండూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలు ఉండగా కేవలం యాలాల మండలం మాత్రమే బిసిలకు రిజర్వేషన్ కావడం జరిగింది.గతంలో తాండూరు నియోజకవర్గంలో ఉండి వికారాబాద్ నియోజకవర్గం లోకి విడిపోయిన బంటారం మండలం కూడా బీసీ లకు రిజర్వుడ్ అయ్యింది.ఈ రెండు మండలాల నుంచి పోటీ చేయడానికి నేతలు సిద్ధంగా ఉన్నారు.యాలాల మండలం తోపాటు బంటారం నుంచి పోటీ చేయడానికి మురళీకృష్ణ సిద్ధంగా ఉండగా యాలాల నుంచి పోటీ చేయడానికి డాక్టర్ సంపత్ కుమార్ సిద్ధంగా ఉన్నారు.ముఖ్యంగా పార్టీ పెద్దలు ఇద్దరిలో ఎవరిని రంగంలోకి దింపుతుందో అని ఎక్కడ చూసినా చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ నుండి వీరి తోపాటు మరికొందరు కూడా పోటీ పడుతున్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నుంచి ఈడబ్లుఐడీసి కార్పొరేషన్ ఛైర్మెన్ గా పనిచేసిన వికారాబాద్ కి చెందిన నాగేందర్ గౌడ్ ను బిఆర్ఎస్ పార్టీ నుండి రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది. రెండు ప్రధాన పార్టీల నుంచి ఒకే సామాజిక వర్గానికి చెందిన గౌడ్ లను రంగంలోకి దింపాలని ఆయా పార్టీల పెద్దలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.మొత్తం మీద జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఎన్నికలు పోటాపోటీగా సాగడం,రసవత్తంగా కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై

# రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

● రాజకీయాలు అణగారిన వర్గాల ప్రజలకు అందని ద్రాక్షే నా?
● తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మందిపాల్ వెంకట్

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28 ):**
ఆదివారం రోజు చౌడాపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న విధానాన్ని ఆయన తప్పు పట్టారు.గ్రామాల వారిగా ఎంపిటిసిలు, మండలాల వారిగా ఎంపీపీ,జెడ్పిటిసిల,రిజర్వేషన్ల ప్రక్రియ చాలా లోపాకారి భూయిష్టంగా ఉందని,ఒక వైపు ఏమో సామాజిక మాధ్యమాల ద్వారా ఈ గ్రామాలలో ఫలానా రిజర్వేషన్లు వచ్చినయ్ అని చెప్పేసి సోషల్ మీడియాలో వచ్చిన ఇన్ఫర్మేషన్ ని బట్టి అధికారులను ఏం జరుగుతుందని కోరగా వాళ్లు మాకు అధికారికంగా ఎలాంటి సమాచారం లేదని ఇప్పుడున్న సమాచారము ప్రామాణికము కాదు అని మేము చెప్పలేమని అధికారులు చెప్పడం విడ్డూరం అన్నారు.కాబట్టి ఇటు అధికారుల తీరు అటు రాజకీయ నాయకుల తీరు చూస్తుంటే ప్రజలు అయోమయంలో పడుతున్నారు.
ఇప్పటివరకు వికారాబాద్ జిల్లాలో అసలు ఒక్కసారి కూడా అవకాశం రాని గ్రామాలు రిజర్వేషన్ పరంగా చాలా గ్రామాలు ఉన్నాయి.కానీ అలాంటి గ్రామాలకు అవకాశం ఇవ్వకుండా ఇంతకుముందు వచ్చినటువంటి రిజర్వేషన్లని యధావిధిగా కొనసాగిస్తున్నారని సోషల్ మీడియా ద్వారా మేము తెలుసుకున్నాం. కాబట్టి ఇప్పటివరకు ఏ గ్రామాల కైతే అది ఎస్సీలైనా,ఎస్టీలైనా, బీసీలైన మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అవకాశం రానటువంటి గ్రామాలు ఉన్నాయి వాటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు గాని,జిల్లా కలెక్టర్ గాని అలాంటి గ్రామాలకు ఇప్పటివరకు రానటువంటి రిజర్వేషన్ ను కేటాయించాలి తప్ప రాజకీయ ఒత్తిళ్లకు లోనై రిజర్వేషన్లు రాని గ్రామాలకు అన్యాయం చేయొద్దని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి



మందిపాల్ వెంకట్ ప్రెస్ మీట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.మండలలో ఉన్నటువంటి ఎంపీపీ,జడ్పిటిసిలు రెండు కూడా ఒకే సామాజిక వర్గానికి చెందినటువంటి వ్యక్తులకు కేటాయించడం చాలా విడ్డూరంగా ఉంది.ఎందుకంటే బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్నట్టుగా సామాజిక న్యాయం జరగాలంటే అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు రావాలంటే జనాభా ప్రాతిపదికన రోస్టర్ విధానాన్ని పరిగణన లోనికి తీసుకొని రిజర్వేషన్ కేటాయించాలి.అంతేగాని ఈ రిజర్వేషన్ల విధానాన్ని చూస్తుంటే ఇది ఏ మండలంలో వ్యక్తులు రాజకీయంగా బలంగా ఉన్నారో ఆ వ్యక్తులకు అవకాశం రాకుండా చూస్తున్నారు అనిపిస్తుంది కాబట్టి రాజకీయ కోణంలో కాకుండా సామాజిక కోణంలో ఆలోచించి ఈ రిజర్వేషన్ ప్రక్రియలు కొనసాగించాలని కోరారు.ఇప్పటివరకు ఏ సామాజిక వర్గాలకైతే గ్రామపంచాయతి లోపల అవకాశాలు రాలేవో ఆ గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్ కేటాయించకపోతే మేము న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం.ఈ సమావేశంలో బహుజన సంఘల నాయకులు,అంబేద్కర్ సంఘల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఢిల్లీలో బతుకమ్మ సంబరాల్లో మోగిన ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన

● ఢిల్లీ ముఖ్యమంత్రి ఒగ్గుడోలు కళాకారులు అభినందించారు





**యాలాల, మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 28):**
ఢిల్లీలో తెలంగాణ బతుకమ్మ ఉత్సవాల్లో శ్రీమల్లికార్జున ఒగ్గుకళా సేవ సమి తి, నాందార్ పూర్ బృందం ఒగ్గు కళాకారులు సత్తా చాటారు. ఢిల్లీ రంజాస్ కళాశాల మైదానంలో తెలుగు స్టూడెంట్ అసోసియేషన్ ఆఫ్ ఢిల్లీ,తెలంగాణ టూరిజం ఒగ్గురవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పగిడిపల్లి గ్రామనికి చెందిన సాలేటి నరేష్,బొడ్డు మహేష్,జక్కేపల్లి కుర్వ నవీన్, దేవనూర్ అరుణ్ సాయి,ఢిల్లీ ముఖ్యమంత్రి దగ్గర ప్రదర్శన చేసి అక్కడి ప్రేక్షకులను అబ్బురపరిచరు.. గ్రామస్తులు అభినందించారు.

## వ్యాసరచన పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 28 ):**
వ్యాసరచన పోటీల్లో కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని ఎస్.నందిని జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 10న కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో 'వర్తమానంలో మన నడవడి, మన భవిష్యత్తు' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన బీజడ్‌సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్.నందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానమ్, అధ్యాపకులు అభినందించారు.

## రవికుమార్‌ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): దోమ మండల పరిధిలోని అయిన పూర్ గ్రామంలో రవికుమార్‌ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి గత వారం రవికుమార్ మాతృమూర్తి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయ ఆంజనేయులు, గ్రామ అధ్యక్షులురు కృయ్య గౌడ్, శ్రీనివాస్ గార్లపల్లి వెంకటయ్య,జోగు నర్సింలు, బైండ్ల బలయ్య, పొట్ట సాయిలు, ఎర్ర భీమయ్య, ఎర్ర భిమేష్,పరంగళ్ల నర్సిములు, పరంగళ్ల మైబు,తదితరులు పాలుగోన్నారు.

# నర్సప్పగూడకు డబుల్‌రోడ్డు హామి నెరవేరేదెన్నటికో..!

- మండల కేంద్రం నుండి నర్సప్పగూడకు వర్షాకాలంలో వాగులో నీటి ఉధృతితో ఇబ్బందుల్లో స్థానికులు
- ఎన్నికల ప్రచారంలో నర్సప్పగూడకు డబుల్‌రోడ్డు హామి ఇచ్చి రెండేళ్ళు గడుస్తున్నా నేటికి నేరవేరని వైనం
- నర్సప్పగూడకు డబుల్‌రోడ్డుతో పాటు వాగులో వంతెన నిర్మాణం చేపట్టాలంటున్న స్థానికులు



నర్సప్పగూడ-నందిగామ మధ్య వాగులో వరదనీటితో వాహనదారుల ఇబ్బందులు

నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): ప్రతియేటా వర్షాకాలంలో వరదనీటి ఉధృతికి ఆ గ్రామస్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నికల సమయంలో రాజకీయపార్టీల నేతలు హామిలిచ్చి తీరా అధికారం చేపట్టిన అనంతరం కూడ సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఆ ప్రాంత ప్రజల తిప్పలు చెప్పనలవికావడం లేదు. వివరాల్లోకి వెళితే నందిగామ మండల కేంద్రం నుండి మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామానికి రాకపోకలు సాగించే ప్రధాన రహదారి పై ఉన్న వాగులో ప్రతియేటా వరదనీటి ఉధృతి పెరిగి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాగుపై వంతెన లేకపోవడంతో వర్షాకాలం వచ్చిదంటే ఈ గ్రామం నుండి నందిగామతో పాటు షాద్‌నగర్, హైద్రాబాద్ లాంటి దూరప్రాంతాల్లో విద్యాభ్యాసం చేస్తున్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు మొదలు వాహనదారులు, రైతులు, పాదచారుల గుండెల్లో గుబులు పుడుతుంది. గతంలో ఈ వాగు దాటే ప్రయత్నం చేసిన వారు వరద ఉధృతికి నీటిలో కొట్టుకుపోయిన సందర్భాలు ఉన్నాయి. నిత్యం వందలమంది నర్సప్పగూడ నుండి నందిగామ మీదుగా వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వర్షం పడిందంటే వాగు దాటడం కష్టతరంగా మారుతున్నది. వర్షాకాలంలో వాగులో వరదనీరు ప్రవహించడంతో ఈ గ్రామం నుండి అనేక వ్యయప్రయాసలకోర్చి సుమారు 10 కిలోమీటర్ల అధనపు దూరంతో ప్రయాణం కొనసాగించాల్సివస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు తూ తూ మంత్రంగా వేసిన రోడ్డు వేసిన కొన్ని రోజులకే పాడైపోవడంతో ప్రయాణీకుల అవస్థలు వర్ణనాతీతం. ప్రస్తుతం ప్రభుత్వం మార్పుతో నైనా రోడ్డు బాగుపడుతుందని ఈ గ్రామస్థులు ఆశించినప్పటికి ఎన్నికల ముందు ఇచ్చిన డబుల్ రోడ్డు హామీ నేటికి నెరవేరలేదని స్థానికులు నిట్టూర్చుతున్నారు.

### నర్సప్పగూడకు డబుల్‌రోడ్డు హామి విషయంలో ఎమ్మెల్యే చొరవచూపాలి

వడ్ల అరవింద్ చారి, బిజెపి మండల అధ్యక్షులు



నర్సప్పగూడ గ్రామస్థులకు ప్రతియేటా వర్షాకాలంలో వాగులో వరదనీటి మూలంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నికలకు ముందు ఈ గ్రామస్థులకు ఇచ్చిన హామిని అమలుచేసేలా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవచూపాలి. ప్రభుత్వం నర్సప్పగూడకు డబుల్‌రోడ్డు హామిని నెరవేర్చడంతో పాటు వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలి

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## నందిగామలో దుర్గమాతకు పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అమ్మవారి అనుగ్రహంతో అందరూ సుఖ సంతోషాలతో ఆనందమయ జీవనం సాగించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి సందర్శించారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి నాయకులు, స్థానికులతో కలిసి అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉత్సవకమిటి సభ్యులు, నాయకులు సార రవి, సంతోష్, శ్రీహరి, శివ, సూరి, చంద్రశేఖర్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జన గర్జన బహిరంగ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28) : అచ్చంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనగర్జన భారీ బహిరంగ సభకు ఆమనగల్లు పట్టణంతోపాటు,మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వాహనాలలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. అంతకుముందు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గంలో జన గర్జన బహిరంగ సభలో పాల్గొనేందుకు భారీ కాన్వాయ్ తో అచ్చంపేటకు వెళ్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కు పట్టణ కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారిపై కొద్దిసేపు ఆగిన కేటీఆర్ ను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలను శాలువాలతో సత్కరించారు, అనంతరం తన వాహనం నుంచే అందరికీ కరచలనం చేస్తూ బహిరంగ సభకుతరలి వెళ్లారు. ఆయన వెంట పట్టణ, మండలం లోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బహిరంగ సభకు తరలి వెళ్లారు.

# రేపు సిడితండాకు పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): నందిగామ మండలం సిడి తాండకు సోమవారం పంజాబ్ మాజీ ఉపముఖ్యమంత్రి,లోక్‌సభ సభ్యులు, ప్రస్తుత రాజస్థాన్ ఏఐసీసీ ఇంచార్జ్ సుఖ్జిందర్‌సింగ్ రంధావా రానున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నందిగామ మండలంలోని చాకలిదానిగుట్టతాండలో ఆయన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డిలతో కలిసి సోమవారం ఉదయం 9 గంటలకు పర్యటించనున్నట్లు తెలిపారు.ఈ పర్యటనలో ఆయన గిరిజనులతో సమావేశం కానున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

# సమాజ సంస్కరణకు ఆయుధం జాషువా

## ఆరుట్లలో జాషువా 130 వ జయంతి



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28) : సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకొని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని పలువురు వక్తలు కొనియాడారు. ఆరుట్ల గ్రామంలో ఆదివారం జాషువా 130 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జాషువా పోరాడారన్నారు. తన సాహిత్యంతో సమాజంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారన్నారు. జాషువా బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కంబాలపల్లి భాస్కర్, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, అడ్వకేట్ మంకు మురళి, గ్రామస్థులు మాద్గుల కృష్ణగౌడ్, గుడిమల్ల చంద్రయ్య, అనంగల్ల పరమేష్, ఎండీ జానీపాషా, పున్నం రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు




యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించి, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదం తో భారత దేశ ప్రజల్లో ఉత్తేజాన్ని నింపి ఉద్యమాన్ని ఉధృతం చేసి చిన్న వయసు లో బ్రిటిష్ ప్రభుత్వ చేతుల్లో నవ్వుతూ దేశం కోసం ఉరికంభం ఎక్కిన భగత్ సింగ్ అందరికి ఆదర్శమని ఎస్ ఎఫ్ ఐ, డి ఎఫ్ ఐ నాయకులు అన్నారు. ఆదివారం మాల్ కేంద్రంలో భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకొని, ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని,భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆ ల్లంపల్లి జంగయ్య, ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి విప్లవ్ కుమార్ , డివైఎఫ్ఐ మాజీ నాయకుడు చందు నాయక్, ప్రజా సంఘాల నాయకులు సత్యనారాయణ, రాములు, జంగారెడ్డి, ప్రభాకర్, కుమార్ ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

## – సంస్కృతి స్కూల్ ఆధ్వర్యంలో నృత్య కార్యక్రమాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)ః దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల రచ్చబండ దుర్గామాత అమ్మవారికి నిత్యం భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి దుర్గామాత మండపం వద్ద సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ అమ్మవారి పాటలకు నృత్య ప్రదర్శనలు చేపట్టి అందరికి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మెన్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి మాట్లాడుతూ...దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు తమ పాఠశాలపై ఎల్లప్పుడు ఉండాలని, అమ్మవారి మండపం వద్ద తమ పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో మునుముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మహేందర్‌రెడ్డి, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు మంగలి యాదగిరి, చాకలి ప్రశాంత్, సున్నపు ప్రవీణ్, వడ్ల ఆనంద్, మాణిక్యం, శ్రీనివాస్, బాలరాజు, బోజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత దేశ అభివృద్ధిని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధాని మోడీ

- మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా విశిష్ట వ్యక్తులకు సన్మానం
- వేడుకల్లో పాల్గొన్న పలువురు బీజేపీ నేతలు

తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో దేశం అన్నీ రంగాలలో శర వేగంతో అభివృద్ధి చెందుతుంది అని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ఆర్య వైశ్య కల్యాణ మండపం లో ఆదివారం నాడు మోడీ జన్మదిన సందర్భంగా చేపట్టిన ఒక్క కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సమాజంలో విశిష్ట అతితులను గుర్తించి, వారందరిని ఒకే వేదికపై తీసుక వచ్చి దేశ అభివృద్ధి ప్రగతి పథంలో భాగస్వామ్యం చేయాలి అనే సంకల్పంతో ఈ సమావేశం నిర్వహించారు. బీజేపీ నేతలు అంజన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, బాలేశ్వర్ గుప్తా, తదితరులు మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి మోడీ జన్మదినం సందర్భంగా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రపంచదేశాలకు సైతం విస్తరించాయి అని అన్నారు. సమాజంలో విశిష్ట సేవలు చేస్తున్న వ్యక్తులందరిని ఏకా దటిపైకి తెచ్చి దేశ అభివృద్ధిలో విశిష్ట వ్యక్తులు భాగస్వామ్యం కావాలి అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గంలోని యాభై మంది విశిష్ట వ్యక్తులకు సన్మానం చేసి, సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి, నాయకులు మనోహర్ రావు, బాలి శివకుమార్, పటేల్ విజయ్ కుమార్, నవీన్ కుమార్, జూంటీ పల్లీ వెంకట్, గాజుల శ్యాంతు, సుదర్శన్ గౌడ్, సాయి రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీ హరి, అబ్బాస్ తో పాటు పలువురు ప్రముఖులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాలేశ్వర్ గుప్తా.



# పంటలు పాడైన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి

## – గాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప


గాజీపూర్ గ్రామంలో భారీ వర్షాలకు పాడైన పంటలను పరిశీలిస్తున్న రైతులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 28)ః మూడు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు పంటలు పాడైన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించి , వారిని వెంటనే ఆదుకోవాలని పెద్దేముల్ మండల గాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప అన్నారు . అదివారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో భారీగ కురిసిన వర్షాలకు పత్తి, కంది, వరితో పాటు ఇతర పంటలు పాడైన రైతులు బ్యాగరి శంకరప్ప, టంకరి నర్సిములు, ఎండీ ముస్తాఫా, ఎండీ బాపోద్దిన్, బుద్దారం బంద్యప్ప, చెర్ల రాములు, ఎండీ ఖయ్యూం, బిచ్చిరెడ్డి, ఎండీ సర్దార్, కోటం చెంద్రప్పతో పాటు పలువురు రైతుల పంటలను ఆయనతో పాటు రైతులు పరిశీలించారు. గాజీపూర్ వాగు పక్కన భారీ వర్షంకు ఓడ్డున ఉన్న పత్తి, కందితో పాటు వరి పంటలు పాడయ్యాయని, ప్రభుత్వం వెంటనే వారికి పరిహారం చెల్లించాలన్నారు. ఇలాంటి వర్షం, ఈ లాంటి వాగులు ఎన్నడు చుడలేమని పలువురు రైతులు అంటున్నారు. పత్తి, కంది, వరి పంటలు పాడైన రైతులకు ఎకరాకు రూ.20వేల నుండి రూ.25వేల వరకు నష్ట పరిహారం చెల్లించాలని వీరప్ప డిమాండ్ చేశారు. ఆయనతో పాటు పలువురు రైతులు పాల్గోన్నారు.వెంటనే వ్యవసాయ అధికారులు పంట పోలాలకు వచ్చి పాడైన రైతుల పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేధిక అందచేయాలని గాజీపూర్ గ్రామ రైతులు కోరారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః దోమ మండల పరిధిలోని పలు గ్రామాలలో పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో సిసి రోడ్లను ప్రారంభించారు.బొంపల్లి గ్రామంలో రూ.14 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకుపరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కొత్త బోరు వేయించి,ఆదివారం నాడుస్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పూజలు నిర్వహించి బోరును ప్రారంభించారు.బాస్ పల్లి గ్రామంలో రూ.14 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. గౌడుగునిపల్లి గ్రామంలో రూ.14 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. దోర్నాల్ పల్లి గ్రామంలో రూ.3లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. మైలారం గ్రామంలో రూ.8లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. మోత్కూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రూ.1.50 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ను మరియు రూ.28 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆగిరాల యాదవ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ప్రభాకర్ రెడ్డి, శాంత్ కుమార్, బద్రి, రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు టి. అనంతయ్య, బల్ల వెంట్ రాణి, చాపల వెంకటయ్య, సురేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, ఆనంద్ ,రాకొండ అంతిరెడ్డి, బోయిని చంద్రశేఖర్, భాస్కర్,రామకృష్ణ ధానేశ్వర్, గుడిసె రాము, రమేష్, ఖలీమ్, అహ్మద్, బషీర్, వెంకట్,కారుకొండ చంద్రకాంత్, దాసరి శ్రీనివాస్, నాగేందర్ రెడ్డి, పట్లలో వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకటయ్య,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఓట్ చోరీతోనే

## కేంద్రంలో బీజేపీకి మూడోసారి అధికారం వచ్చింది

- పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహాన్ రెడ్డి..


పరిగి పట్టణంలో ఓట్ చోరీపై సంతకాల సేకరణ నిర్వహిస్తున్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్.

**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28).** కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మోహన్ రెడ్డి ఆరోపించారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై 'ఓట్ చోర్.. గద్దె చోడ్' అనే నినాదంతో చేపట్టిన ఓట్ చోరీ ఉద్యమానికి మద్దతుగా ఏఐసీసీ ఆదేశాల మేరకు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఆదివారం పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డి ఓట్ చోరీపై తెలంగాణ గ్రామాల్లో సంతకాల సేకరణ కార్యక్రమని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పరిగి పట్టణంలో పలు కాలనీలో ప్రజలను కలిసి సంతకాలను సేకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ..కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారం పొందిన కారణం ఓటు చోరీనే అని,ఈ అంశాన్ని ప్రతి ఇంటికి చేరవేసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఉండాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ఓటు చోరీ వ్యతిరేక ఉద్యమానికి మద్దతు చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని,రాహుల్ గాంధీ ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న కండక్టర్ చంద్రయ్య



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)** కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన చంద్రయ్య పరిగి డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఆదివారం విధులు నిర్వహించుకొని వస్తున్న క్రమంలో రాఘవాపూర్ సమీపంలో ఒక డీసీఎం బోల్తా పడి డ్రైవర్‌కి గాయాలు అవడంతో వెంటనే స్పందించిన కండక్టర్ చంద్రయ్య డీసీఎం డ్రైవర్ ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి మానవత్వం చాటుకున్నారు. దీంతో మండల ప్రజలు కండక్టర్ చంద్రయ్యను అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు

# ప్రొసీడింగ్స్ అందజేత

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో భాగంగా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, సలీం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య,పార్టీ సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి,శేఖర్,రాజేందర్రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము, కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మన్యం,గోపాల్, అంజయ్య, శ్రీను, గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతులకు అన్యాయం జరిగితే ఉద్యమం తప్పదు

- కడ్తాల్‌లో హైటెన్షన్ విద్యుత్ వైర్ల బాధిత రైతులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



రైతుల దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28):** రైతు సంక్షేమ ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతులను అష్టకష్టాలకు గురిచేస్తూ అన్నదాతల కుటుంబాల ఉసురు పోసుకుంటున్నదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యులు, బంధువుల ఆస్తులు పెంచుకోవడానికి గ్రీన్ ఫీల్డ్, ట్రిబుల్ ఆర్ రహదారుల అలైన్‌మెంట్ మార్చి పేద రైతుల పొట్టకొడుతున్నారని, రాబోవురోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలో హైటెన్షన్ విద్యుత్ టవర్ల అలైన్‌మెంట్ మార్చాలని గత 21రోజులుగా దీక్ష చేస్తున్న రైతులకు ఆదివారం మాజీ మంత్రి కేటీఆర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రియల్ వ్యాపారుల లాభాల కోసం గ్రామీణ ప్రాంత రైతుల భూములలో హైటెన్షన్ విద్యుత్ లైన్ వేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ ఎస్ న్యాయ వ్యవస్థ ద్వారా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర నాయకురాలు రజిని సాయిచంద్, మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను దగా చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి...

- జీఓ లు ఇస్తూ మరో రకంగా అడ్డుకునే కుట్ర
- బోగస్ హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెడుతున్న సర్కార్
- కాంగ్రెస్, బీజేపీలకు గుణ పాఠం తప్పదు
- బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్



**తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):**
రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీలకు 42శా తం రిజర్వేషన్ పేరుతో పచ్చిగా దగా చేస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత మరియు బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభ ప్ర ద్ పటేల్ పేర్కొన్నారు.తాండూరు పట్టణంలో ఆదివారం నాడు ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్‌ల పేరుతో మోసం చేస్తున్నారు అని మండి పడ్డారు. మోసపురితమైన జీఓ ఇస్తూ మరో రకంగా వారే అడ్డు కట్ట వేస్తున్నారు అని అన్నారు.

ఈ పనికిమాలిన జీఓలను కోర్టులు కొట్టి వేస్తాయి అని కూడా తెలిసి ఇస్తున్నారు అన్నారు. రిజర్వేషన్‌ల విషయం లో తమిళ నాడు మాదిరిగా అమలు చేయాలి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నిక ముందు చేత కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు చేత గాక రాక రకాలుగా మోసం చేస్తుంది అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పనికి రాని జీఓ తెస్తే ఆయన ముఖ్య అనుచరుడు మాధవ రెడ్డి కోర్టుల్లో పిటిసన్లు వేస్తున్నారు అని పటేల్ ఏద్దె వా చేశారు.

కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు గుణ పాఠం తప్పదు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసలా గురించి, వారు మోపిన బాకీలగురించి ముమ్మందు బిఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమంకు శ్రీకారం చుట్టానున్నట్లు పటేల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాను ప్రకాష్, సిద్దిక్, శ్రీధర్, మనోహర్, నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శాకాహారంతో ఆరోగ్యంతో పాటు ఆనందం

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చేవెళ్లలో శాకాహార ర్యాలీ

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28):**
ప్రతి మనిషి శాకాహారి కావాలని, ఆరోగ్యంతో పాటు ఆనందంగా జీవించడానికి ధ్యానం,శాకాహారం ఎంతో ఉపయోగపడుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం రామన్నగూడ మాజీ సర్పంచ్ నడిమోళ్ల లావణ్యశంకర్ దంపతుల ఆధ్వర్యంలో శాకాహార మెగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బుద్ధ భగవాన్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ లాంటి మహానీయులు శాకాహారులేనని, అలాంటి మహాశయుల మార్గాన్ని, ఆశయాన్ని బ్రహ్మర్షి పితామహపత్రిజీ ఆచరించడం ఈ సమాజ మార్పుకు గొప్ప పరిణామన్నారు. గ్రామంలో శాకాహార ర్యాలీలు నిర్వహించాలని, ప్రజలకు శాకాహారం యొక్క విశిష్టతను తెలుపాలన్నారు. శాకాహారం తినడం వల్ల శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత, సమాజానికి సమానత్వం కలుగుతుందన్నారు. పచ్చి ఆహారం ప్రకృతిని కాపాడుతుందని, భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహకులు నడిమొల్ల శంకర్ మాట్లాడుతూ.... ధ్యానంతో పాటు శాకాహారం భుజిస్తే తాను సంపూర్ణ ఆరోగ్యం పొందానని తెలిపారు. శాకాహారం అనేది ఆరోగ్యానికి, ఆధ్యాత్మికతకు, ప్రకృతికి లాభం చేకూరుతుందన్నారు. అనంతరం వివిధ ప్రాంతాల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

నుంచి వచ్చిన పిరమిడ్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో శాకాహారం ముద్దు.... జీవహింస మహాపాపం, మాంసాహారం వద్దు.... దేవతలందరి మార్గం శాకాహారం అని ప్రధాన పట్టణ పురవీధుల్లో నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, చేవెళ్ల సొసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పిరమిడ్ సొసైటి మాస్టర్స్‌లు దామోదర్‌రెడ్డి, బాలకృష్ణ, లక్ష్మి, బంగ్లా ఆంజనేయరెడ్డి, నవీన్, బాలకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, రాజశేఖర్, ప్రవీణ్, శైలజ, తిరుపతయ్య, లావణ్య, విష్ణుబాబు, రాజేందర్‌గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, యాదయ్య తదితరులు ఉన్నారు.




ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

## తెగిన కోకట్ బ్రిడ్జికి.. తాత్కాలిక మరమ్మతులు




**యాలాల, మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 28):** భారీ వర్షాలతో తెగిన కోకట్ కాగ్నా బ్రిడ్జికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు కోకట్ బ్రిడ్జికు తాత్కాలికంగా మరమత్తులు చేయడంతో యధా విధిగా రాకపోకలు కొనసాగుతున్నయి అన్నారు.

## కమిషనర్ స్వామి నాయక్‌కు ఏసీబీ క్లీన్‌చీట్..




**మేడ్చల్,మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 28):**
మేడ్చల్ కమిషనర్ స్వామి నాయక్‌కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు క్లీన్‌చీట్ ఇచ్చినట్లు సమాచారం. గత శనివారం ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణ రూ. 3.50 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన విషయం తెలిసిందే. ఆ సమయంలో కమిషనర్ స్వామి నాయక్ కార్యాలయంలో లేకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. టీపీఎస్ రాధాకృష్ణ అరెస్టు సమయంలో కమిషనర్ గైర్హాజరు కావడంతో ఆయనపై అనుమానాలు మరింత బలపడ్డాయి. కమిషనర్ స్వామి నాయక్‌ను ఏసీబీ అధికారులు విచారణకు పిలిపించి ప్రశ్నలు వేసినట్లు సమాచారం. అయితే టీపీఎస్ రాధాకృష్ణ ఘటనలో కమిషనర్ స్వామి నాయక్ ఎలాంటి సంబంధం లేనట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. దీంతో ఆయనకు క్లీన్‌చీట్ ఇచ్చినట్లు అధికార వర్గాలు స్పష్టం చేశాయి.

## భగత్ సింగ్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)**
భగత్ సింగ్ 118వ జన్మదిన సందర్భంగా హైదర్ షాకోట్ కపిలానగర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన భగత్ సింగ్ యువజన సంఘం సభ్యులు.

## గ్రూప్2లో డిప్యూటీ తహసిల్దార్ ఉద్యోగం సాధించిన బల్ల రాఘవేందర్ గౌడ్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):**
కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బల్ల రాఘవేందర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్2 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి డిప్యూటీ తహసిల్దార్‌గా ఉద్యోగానికి ఎంపికయ్యాడు. రాఘవేందర్ గౌడ్ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విభాగం లోని కాగ్ లో కేరళ లో ఆడిటింగ్ అధికారిగా విధులను నిర్వహిస్తున్నాడు. మారుమూల ప్రాంతం నుండి డిప్యూటీ తహసిల్దారుగా ఉద్యోగం సాధించిన రాఘవేందర్ గౌడ్ ను పలువురు అభినందించారు.

# ఆత్మ కమిటీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్...



**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28).** పరిగి పట్టణంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ-ఆత్మ) కమిటీ నూతన భవనాన్ని పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదివారం స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ... రైతుల అభివృద్ధికి ఆత్మ కమిటీ కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ భవనం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,ఆధునిక వ్యవసాయ పద్ధతులు,ప్రభుత్వ పథకాలపై అవగాహన మరింత సులభంగా అందుతుందని చెప్పారు. జిల్లాలోని మొట్టమొద టి ఆత్మ కమిటీ భవనం పరిగిలో నిర్మించడం సంతోషమన్నారు. అలాగే భూమికి భూసార పరీక్షలు చేయించడం ద్వారా పంట దిగుబ డి ఎక్కువగా పెరుగుతుందని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖలో అధునాతన పద్ధతులను రైతులు తప్పనిసరిగా తెలు సుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో వరి పంట అధికంగా పండబోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమా ఫీ చేసిన ఘనత



కాంగ్రెస్ పార్టీకి,సీఎం రేవంత్‌రెడ్డికి దక్కిందని గుర్తుచే శారు.రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో పంటించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని చెప్పారు.గతంలో వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా జరగిందని, ఇప్పుడు ఇంటికి కూడా ఉచిత కరెంట్ అందించ డం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు ఏడి, ఏవో, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామేశ్వరిదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

### నవచండీహెూమం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహణ

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28) :** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. ఏడవ రోజు ఉత్సవాల సందర్భంగా అమ్మవారు కామేశ్వరిదేవి అలంకరణలో దర్శనమిచ్చి భక్తులను అలరించారు. సకల శృంగారాల భూషణంగా అలంకరించబడిన కామేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల భాగంగా ఆలయంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న నవచండీహెూమం ఆదివారం కూడా అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. హెూమంలో భక్తులు పాల్గొని పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ప్రత్యేక పూజలు, అర్చనలు, హెూమాలు, మంగళహారతులతో ఆలయ పరిసరాలు భక్తి ప్రపత్తులతో మార్మోగాయి.

ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, నాబోతు సిద్దిరాములు గుప్తా, చెన్నమనేని వెంకటరావు, మోహన్‌రావు, పానుగంటి నర్సింహారావు, గాలి బిక్షపతి, వేణుగోపాల్ శర్మ, రాంమూర్తి, కార్తీక్ పంతులు, కౌశిక్ పంతులు, వినీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఓబిసి మోర్చా

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప...



**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28).** పరిగి పట్టణంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవార్లను ఆదివారం ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప దర్శించుకున్నారు. మార్కెట్ యార్డ్ లోని అయోధ్య సేన మండపం అమ్మవారిని, వాసవి మాత గుడి అమ్మవారిని, మరియు ధర్మశాలలోని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చింతనను నింపే ఈ ఉత్సవాలను విజయవంతం చేస్తున్న స్థానిక ప్రజలకు, నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, టౌన్ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ తుప్ప విజయ్ కుమార్, బిజెపి యువ నాయకులు సాయి మహరాజ్, భద్రేశ్వర్, సంగమేష్, శివకుమార్, స్థానిక భక్తులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప కాలనీలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28) :**
పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగాయి. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి దర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొల్చినప్పుడే సుఖశాంతులు కలుగుతాయని అన్నారు. అనంతరం మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. రద్దీతో ఉత్సవ ప్రాంతం భక్తి ప్రపత్తుల నిండింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, నాయకులు సామల సందీప్ రెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, తదితర నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు..



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)**
భారత ప్రధాని నరేంద్రమోదీ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని రాంనగర్ బూత్ 130 అధ్యక్షులు పి.నరేష్ స్వగృహంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, ఎన్నికల కో కన్వీనర్ గాదె మల్లేష్, బీజేపీ నాయకులు శ్రీశైలం, ప్రశాంత్, బూత్ ఉపాధ్యక్షుడు పి.ఆంజనేయులు, స్థానిక నాయకులు పోలేమోని వెంకటయ్య, భీమయ్య, రమేష్, హనుమంతు, శివకుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మేడపాటి నగర్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా శివరాత్రి రాజు




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 28):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కేంద్రంలోని మేడపాటి నగర్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా శివరాత్రి రాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం మేడపాటి నగర్ లో జరిగిన సమావేశంలో కులస్తులు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎస్. శ్రీను, ఎస్. రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవి, సహాయ కార్యదర్శిగా నరేష్, కార్యనిర్వాహణ కార్యదర్శిగా యాకయ్య, కోశాధికారిగా జంపయ్య, శ్యామ్ రాజ్, మహేష్ ఎన్నికయ్యారు.

## పోచమ్మకుంట రోడ్డుపనులను పరిశీలించిన తుంగతుర్తి రవి...



**పర్వతాపూర్ పోచమ్మకుంట రోడ్డు వసులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి.**

మేడిపల్లి,మేజర్ న్యూస్ ) సెప్టెంబర్ 28):
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో 17వ డివిజన్.5వ డివిజన్లను కలుపుతూ..ఎస్ఎన్డీపి నిదులతో శరవేగంగా కొన సాగుతున్న పోచమ్మకుంట సీసీ రోడ్డు పనులను ఆదివారం హెచ్ఎండిఎ. మున్సిపల్ అదికారులతో కలిసి పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. పనులు నాణ్యాతా ప్రమాణాలను పాటిస్తూ కాలనీల ప్రజలకు రవాణా సౌకర్యం కలిస్తూ.. రోడ్డుకు చుట్టుపక్కల ఉన్న కాలనీల ప్రజలకు అత్యంత సౌకర్యంగా ఉండేందుకు పోచమ్మకుంట రోడ్డు నిర్మాణ పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. అదేవిధంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలో పెండిగ్లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమం కాలనీ వాసులు, హెచ్ఎండిఎ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ది ఎర్త్ సెంటర్‌ను సందర్శించిన లయన్స్‌క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ ప్రతినిధులు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): కడ్తాల్ మండల పరిధిలోని ది ఎర్త్ సెంటర్ ను ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ ప్రెసిడెంట్ సీత రావ్, సెక్రటరీ నరసింహన్, స్వీడన్ దేశస్తులు జాన్ బుచ్ అండర్సన్ , డాక్టర్ ఓయికన్ పీటర్, వీరనారి చాకలి ఐలమ్మ కళాశాల లెక్చలర్ డాక్టర్ ప్రియ కుమారిలు సందర్శించారు. ఈసందర్భంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ ఫౌండర్ కార్పొలు లీలాలక్ష్మారెడ్డి అధ్యక్షతన సాత్విక ఆధ్వర్యంలో రామేశ్వర వీరాంజనేయస్వామి జ్ఞాన సరస్వతి క్షేత్రంలో వారు వివిధ రకాల మొక్కలు నాటారు. అనంతరం ఎర్త్ సెంటర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ సంస్థ సభ్యులు డాక్టర్ విజయలక్ష్మి, లీలా, ఆలయ కమిటీ సభ్యులు రాజు గౌడ్, శేఖర్, రజనీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# నందివనపర్తిలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



యాచారం,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ఖరారు ప్రకటనలో భాగంగా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా గెలిపే లక్ష్యంగా పనిచేయాలని నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యావత్ రాజు నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన తో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ నాయకులు సమన్వయంతో పని చేయాలని, పార్టీకి సేవ చేసిన అభ్యర్థులకు కార్యకర్తలు అండగా ఉండి గెలుపొందేలా కృషి చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ వార్డు సభ్యులు అన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకొనే విధంగా కష్ట పడి పనిచేయాలని కార్యకర్తలను కోరారు. కార్యకర్తలకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండాపురం యాదయ్య, ముక్తాల యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం, బీరప్ప,చంద్రకాంత్, శేఖర్, యాంజల యాదయ్య, యాంజల వెంకటష్, లాజర్, ప్రభు, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# రాజకీయం ఓ చదరంగం

**- అంచనాలు తలక్రిందులు కావడంతో అయోమయంలో నాయకులు   - చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని పార్టీల నేతల తిప్పలు**

**- చక్రంతిప్పిన రిజర్వేషన్లు ముందుమురిసినోల్లు పండుగ గుర్తుఎరుగారు అన్నట్టు నది**

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:28): మండల పరిధిలోని అన్ని పార్టీల హాశవావులు పదవులకు ఆశలుపెట్టుకున్న నాయకులకు రిజర్వేషన్ల దెబ్బకు కొలుకొలేకుండ దెబ్బకొట్టినంత పనియిందని వారు తమ ఉనికిపోయిందని లోలోపల కుమిలిపోతున్నారు. మొత్తం మీద హాశవవులు ఓ సి. కోటలో ఆశ లుపెట్టుకున్న? నాయకులకు రిజర్వేషన్ల దెబ్బకు వాచి పోయి నరకంగా, బి సి కోటలో ఆశ ఉన్నవారికి బి సి. రిజర్వేషన్ బొల్తకొట్టి ఎస్ సి, ఎస్టీ. రిజర్వేషన్ రాకతో వారి వారి ఆశలకు రిజర్వేషన్ చక్రం తిప్పడం తో ముం దుమురిసినోల్లు పండుగ గుర్తు ఎరుగరు అన్నట్టుమండల నాయక గణాలు నువెర పోయాయి. గత సంవత్సరం నుండి అధికారపక్షం, ప్రతిపక్షం లో అగ్రనాయకుల కు ఎనలేని సేవలు చేశారు. కాని ఈ రిజర్వేషన్లు అనుకున్నట్టు జరుగలేదని కొందరు నేతలు అంటున్నారు. ఇంకా కొన్ని గ్రామాలలో అధికార పార్టీ ఎమ్మెల్యే అండదండలతో ఉన్నాను నేనే ఈ గ్రామానికి సర్పంచ్ గా ధీమా వ్యక్తం చేస్తున్నారు అని అంటున్నారు. పెద్దల సమేత ఇలా ఉంది. ముందు మురిశినొల్లు పండుగ గుర్తు ఎరుగరు అనే సామెత పెద్దలు పెట్టినారు. అందుకే ముందుగా ఉత్తరుని ప్రగల్భలు కొట్టవద్దని అంటారు. కొన్ని గ్రామాలలో అధికార పార్టీ నేతలే మేమే సర్పంచులం అని ఆశలపల్లకిలో ఉన్నట్టు అనిపించింది. కాని ఈ రిజర్వేషన్ల దెబ్బకు వాచి పోయి , తిమ్రమనొవ్యధకు గురైనట్టు తెలిసింది. తీరా కొన్ని గ్రామాల అధికార పార్టీ ఆశవావులు మున్నెళ్ళ కిందటనే ఎన్నికలకు సంబంధించిన కర్చులకు డబ్బులు తెచ్చి పెట్టుకున్నారు అని తెలిసింది. ఈ ఎన్నికల ప్రక్రియల్లో అంచనాలు తలక్రిందులు కావడంతో అయోమయంలో నాయకులు పడ్డారు. ఈ ప్పుడు పోటీ చేసే నాయకులు వద్దురా రాజకీయం ఒక చదరంగం లాంటిది అని తలలు పట్టుకుంటున్నారు. ఈ రిజర్వేషన్లు బ్రహ్మాస్త్రం లా చక్రము తిప్పిందని మరికొందరు అంటున్నారు. ఏదిఏమైనా స్థానిక సంస్థల ఎన్నికల ను కోర్టు మళ్లీ రిజర్వేషన్ల జాబితా ను నూతనంగా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్ల పేరిట సోషల్ మీడియాలో ప్రచారం

## – పదవి ఆశించిన వారిలో నిరాశ

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 28): స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ప్రభుత్వ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోయినా, రిజర్వేషన్లు ఇవే నంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతుండడంతో, ఈ సారి ఎలాగైనా పోటి చేయాలనుకున్న వారు తమకు అనుకూలంగా రిజర్వేషన్లు రాలేవని కొంత మంది నిరాశ చెందుతున్నారు. శనివారం సాయంత్రం నుంచి రిజర్వేషన్ల పేరిట సోషల్ మీడియాలో ప్రచారం ఉపందుకుంది. దీనికి తోడు రిజర్వేషన్లు తమకు అనుకూలంగా ఉన్న వారు ఆ పోస్టును మరింత వైరల్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం మేరకు... కొందుర్గు మండలం జడ్పీటీసీ, ఎంపిపి స్థానాలు బీసీలకు, మండలంలో 8 ఎంపిటీసీ స్థానాలకు కొందుర్గు–1, కొందుర్గు–2 ఎంపిటీసీ స్థానాలు ఓసీ జనరల్‌కు, ముట్పూర్ ఎస్సీ మహిళ, ఉత్తరాస్‌పల్లి ఎస్సీ జనరల్, చెరుకుపల్లి బీసీ మహిళ, చిన్న ఎల్కిచర్ల, ఉమ్మెంత్యాల బీసీ జనరల్, తంగెళ్లపల్లి జనరల్ మహిళకు రిజర్వ్ అయినట్లు ప్రచారం సాగుతుంది. అలాగే గ్రామ పంచాయితీలకు గాను కొందుర్గు ఎస్సీ జనరల్, ఆగిర్యాల బీసీ జనరల్, అయోధ్యాపూర్ తాండ ఎస్టీ జనరల్, భైరంపల్లి ఎస్సీ జనరల్, చెర్కుపల్లి బీసీ జనరల్, చిన్న ఎల్కిచర్ల ఎస్సీ జనరల్, గంగన్నగూడ ఓసీ జనరల్, లాలాపేట్ బీసీ మహిళ, లక్ష్మీదేవునిపల్లి ఓసీ మహిళ, మహాదేవ్‌పూర్ బీసీ మహిళ, ముట్పూర్ బీసీ మహిళ, పర్వతాపూర్ బీసీ జనరల్, పాత ఆగిర్యాల ఓసీ జనరల్, పులుసుమామిడి ఓసీ జనరల్, రేగడి చిల్కమర్రి బీసీ జనరల్, శ్రీరంగాపూర్ ఎస్సీ మహిళ, తంగెళ్లపల్లి ఓసీ మహిళ, టేకులపల్లి బీసీ జనరల్, ఉమ్మెంత్యాల్ ఓసీ మహిళ, ఉత్తరాస్‌పల్లి ఎస్సీ మహిళ, వెంకిర్యాల్ ఎస్సీ మహిళ, విశ్వనాథ్‌పూర్ బీసీ మహిళలకు రిజర్వ్ అయినట్లు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుండడంతో రిజర్వేషన్లు తమకు అనుకూలంగా రాలేదని చాలా మంది నిరాశ చెందుతున్నారు. ఈ సారి ఎలాగైనా సరే పదవిని దక్కించుకోవాలనుకున్న నాయకులు పాత్రికేయులకు ఫోన్లు చేసి, ఈవి నిజమేనా అంటూ వివరాలు కనుక్కుంటున్నారు. ఇంకా అధికారికంగా అధికారులు ప్రకటించలేదు అని చెప్పినా, వారి బాధలు వర్ణణాతీతంగా మారాయి. ఆశా నిరాశేనా... అంతా భ్రాంతియేనా అనే తీరుగా వారు నిట్టూర్పు విడుస్తున్నారు. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన వారు ఇప్పటి నుంచే పోటికి సిద్ధమౌతున్నారు. ఏది ఏమైనా అధికారులు అధికారికంగా రిజర్వేషన్లు ప్రకటించేంత వరకు ఎదురుచూడవలసిందే. అంత వరకు ఈ ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పడేటట్లు లేదు

# బైక్‌ను ఢీ కొట్టిన కారు ప్రమాదంలో యువకుడి మృతి







ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28) : ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై సీతారాంరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడిగడ్డ తండా నుంచి తన ద్విచక్ర వాహనంపై ఆమనగల్లు కువస్తున్న పాపర్ల బోడు తాండకు చెందిన వినోద్ 25 ఆమనగల్లు పట్టణ కేంద్రం నుండి కల్వకుర్తి వైపు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న బైకునుఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న వినోద్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా బిజెపి యువ నాయకుడు ఎండి ఆరీప్ జన్మదిన వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28) : మండల పరిదిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు ఎండి. ఆరీఫ్ జన్మదిన వేడుకలు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి సమక్ష్యంలో ఘనంగా నిర్వమించారు. ఈ సందర్బంగా బిజేపి పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయగా తల్లోజి ఆచారి శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తలకొండ పల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆరీప్ జన్మదిన వేడుకలు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో శేఖర్ రెడ్డి, సుదర్శన్ ముదిరాజు, కల్వకోలు యాదగిరి, శివ, కుద్బుధిన్, చోటు, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్కూడ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడిగా పెద్దోజి మాధవచారి

**నూతన కమిటీ పదవీ బాధ్యతలు స్వీకారం**



శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28) :నర్కూడ గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగిన విశ్వకర్మ సంఘం సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో విశ్వకర్మ సంఘం నూతన అధ్యక్షుడిగా ఆంధ్రప్రభ రిపోర్టర్ పెద్దోజి మాధవచారి బాధ్యతలు చేపట్టగా, ఉపాధ్యక్షుడిగా కమ్మరి ప్రకాష్ చారి, జనరల్ సెక్రటరీగా పెద్దోజు సుదర్శన చారి, జాయింట్ సెక్రటరీగా పెద్దోజు అరవింద్, కోశాధికారులుగా కమ్మరి పాండు చారి, ఏ. గౌతమ్ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కమ్మరి నరసింహ చారి, పి. శ్రీశైలం చారి, కే. ప్రభు చారిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు పెద్దోజి మాధవచారి మాట్లాడుతూ, "సభ్యుల విశ్వాసానికి తగిన విధంగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తాను. సమాజంలో విశ్వకర్మ వర్గం మరింత బలపడేలా కృషి చేయడం నా ప్రధాన ధ్యేయం" అని స్పష్టం చేశారు. ఉపాధ్యక్షుడు కమ్మరి ప్రకాష్ చారి మాట్లాడుతూ, "అందరి ఐక్యతే మన బలం. కొత్త కమిటీ అందరి సహకారంతో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపడుతుంది" అన్నారు. జనరల్ సెక్రటరీ పెద్దోజు సుదర్శన చారి మాట్లాడుతూ, "సంఘంలో యువతను ముందుకు తీసుకువచ్చి, వారి ప్రతిభను వినియోగించుకోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టబోతున్నాం" అని పేర్కొన్నారు. కోశాధికారులు కమ్మరి పాండు చారి, ఏ. గౌతమ్ చారిలు మాట్లాడుతూ, "ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటించి, సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం" అని హామీ ఇచ్చారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కమ్మరి నరసింహ చారి, పి. శ్రీశైలం చారి, కే. ప్రభు చారిలు మాట్లాడుతూ, "కమిటీతో కలసి సమాజానికి మేలు చేసే కార్యక్రమాలను చేపడతాం" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు కొత్త కమిటీకి హార్దిక అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో: అక్టోబర్‌లో సదరం వైద్య శిబిరాలు

**దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి**

**: సాంబ శివరావు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( సెప్టెంబర్ 28):** జిల్లాలో దివ్యాంగుల కోసం సదరం వైద్య శిబిరాలను అక్టోబర్–2025లో నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం. సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాలు మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో జరుగనున్నాయి. శిబిరాలు అక్టోబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమై, అక్టోబర్ 31 వరకు కొనసాగుతాయి. ఈ శిబిరాల్లో వినికిడి లోపం, చేతులు–కాళ్ల లోపం, చూపు లోపం, మానసిక వెనుకబాటు, మానసిక అనారోగ్యం ఉన్నవారికి వర్గాల వారీగా ప్రత్యేక స్లాట్లు కేటాయించబడ్డాయి. మొత్తం 11 శిబిరాలు నిర్వహించబడతామరియ అక్టోబర్ 7,14,28 తేదీల్లో వినికిడి లోపం ఉన్నవారి కోసం, అక్టోబర్ 9,16,23,30 తేదీల్లో చేతులు–కాళ్ల లోపం మరియు చూపు లోపం ఉన్నవారి కోసం, అక్టోబర్ 10,17,24,31 తేదీల్లో మానసిక వెనుకబాటు మరియు మానసిక అనారోగ్యం ఉన్నవారి కోసం శిబిరాలు జరుగనున్నాయి.

శిబిరాలకు హాజరయ్యే దివ్యాంగులు తమతోపాటు మీ సేవ ద్వారా బుక్ చేసిన సదరం స్లాట్ రసీదు, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటో, తాజా వైద్య రిపోర్టులు తీసుకురావాలి. చేతులు–కాళ్ల లోపం ఉన్నవారు గాంధీ లేదా ఉస్మానియా ఆసుపత్రుల రిపోర్టులు, మానసిక వెనుకబాటు మరియు మానసిక అనారోగ్యం ఉన్నవారు ఎర్లగడ్డలోని జాతీయ మానసిక ఆరోగ్య సంస్థ (నిమ్హ్) నుండి ఐక్యూ రిపోర్టులు, వినికిడి లోపం ఉన్నవారు కోటి ఈఎన్‌టి/ ఎన్ఐహెచ్‌హెచ్ నుండి బేరా రిపోర్టులు తప్పనిసరిగా తీసుకురావాలని



అధికారులు సూచించారు.

ప్రతి రోజు ఉదయం 10 గంటలకు మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద హాజరు కావాలని, సదరం స్లాట్లు మీ సేవలో అందుబాటులో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.

# మజీద్ పూర్ శివాలయ నూతన చైర్మెన్‌గా... కనిశెట్టి సుందర్ రావు



శామీర్ పేట, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్,28):

మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మజీద్ పూర్ గ్రామంలోని శివాలయ ఆలయానికి ఆదివారం గ్రామస్తుల సమక్షంలో నూతన ఆలయ కమిటీని ఎన్నుకున్నారు.

చైర్మన్ గా కనిశెట్టి సుందర్ రావు, ఉపాధ్యక్షులుగా సామల రాంరెడ్డి, జనరల్ సెక్రెటరీగా తుంకి మల్లేష్ (పోలీస్), కోశాధికారిగా ముచ్చర్ల శ్రీ హరి, సెక్రటరీగా శ్యామల్ సురేష్, సభ్యులుగా సరసం జైపాల్ రెడ్డి, అబ్బగోని శ్రీశైలం గౌడ్, ఎల్ల సత్యనారాయణ, గంపల శంకర్, రాజేందర్ జేనా, నరేష్ జేనాలు ఎన్నుకోవడం జరిగింది. ఈ దేవాలయ పదవి కాలం రెండు ఏండ్లు ఉంటుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ కనిశెట్టి సుందర్ రావు మాట్లాడుతూ, గ్రామస్తుల అందరి సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అబ్బగౌని వెంకటయ్య గౌడ్, అబ్బగౌని పెద్ద పాండు గౌడ్, అబ్బగౌని జగదీశ్వర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి తుంకి రమేష్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అబ్బాగౌనీ భాస్కర్ గౌడ్, కోడూరి నర్మద, అబ్బగౌని ఎట్టయ్యా గౌడ్, జి.నర్సింగరావు గౌడ్,నక్క సత్యనారాయణ గౌడ్కుడుముల వెంకటేష్‌అబ్బగౌని శ్రీకాంత్ గౌడ్, అబ్బగౌని అనిల్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# చాముండేశ్వరి అవ తారంగా తుల్జా భవాని మాత

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 28):**

పెద్దేముల్ మండల పరిదిలోని పెద్దేముల్‌తండాల్లో తుల్జా భవాన్ని దేవాలయంలో షరణు నవ రాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా అదివారం ఏడవ రోజు తుల్జా భవాన్ని మాతకు పూజారి రాజు పంతులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవ రాత్రులో భాగంగా తుల్జా భవాన్ని అమ్మవారిని మహలక్ష్మి అవతార మెత్తించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని పూజారి రాజు పంతులు తెలియచేశారు. 10 సంవత్సరాల నుండి నవ రాత్రుల ఉత్సవాల కార్యక్రమం తుల్జా భవాన్ని దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థులు ,భక్తులు వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గోనడంతో పాటు , నవ రాత్రులో భాగంగా ప్రత్యేక పూజలు చేయించుకోవచ్చని పూజారి పంతులు భక్తులకు తెలియచేశారు. 2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు. అప్పటి నుండి నవ రాత్రి ఉత్సవాలతో పాటు శ్రావణ మాసం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఎవరైన ఈ కార్యక్రమంలో పాల్గోని తీర్థ ప్రసాదాలు స్వీకరించ వచ్చని రాజు పంతులు తెలియచేశారు.



# లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన... బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌కుమార్



పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 28):

పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామంలో నవ రాత్రి ఉత్సవాల కార్యక్రమాలంలో భాగంగా లక్ష్మీదేవి అమ్మవారికి అదివారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్‌కుమార్ లక్ష్మీదేవి అమ్మవారిని రద్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ , జిల్లా కార్యవర్గ సభ్యుడు సంధీఫ్ కుమార్, పెద్దేముల్ మండల అధ్యక్షుడు వీరేశం, ప్రధాన కార్యదర్శి శివరాజ్, భేమి నర్సింహ, ప్రదీఫ్, రాంచెందర్, రవిందర్, నరేష్, హరీష్‌తో పాటు తదితరులు పాల్గోని పూజలు చేశారు. నవ రాత్రి ఉత్సవాల కార్యక్రమంల గతంలో పట్టణాలల్లో కొనసాగేదని, నేడు గ్రామాలల్లో కూడ కొనసాగడం ఎంతో సంతోషంగా ఉందని రమేష్‌కుమార్ తెలియచేశారు.

అంతేగాకుండా పల్లెల్లో భక్తి భావం పెరిగిందన్నారు.



# స్వచ్ఛందంగా కార్మికులకు చీరల పంపిణీ



**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 28):**

నాగారం మున్సిపల్ కార్మికులకు మనము – మన దేవాలయం కార్యక్రమంలో భాగంగా తాళ్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లూరి మంజుల %డ% శ్రీనివాస్ రావుల ఆధ్వర్యంలో చీరలను అందజేశారు. శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామీ, శ్రీ షిర్డీ సాయిబాబా మరియు శ్రీ పోచమ్మ దేవస్థానం, సత్యనారాయణ కాలనీ సౌజన్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి విచ్చేసి పాల్గొన్నారు. సుమారు 45 మంది నాగారం పురపాలక సంఘం మహిళా సిబ్బందికి చీరలను అందజేశారు. కార్యక్రమంలో అన్నంరాజు శ్రీనివాస్, దేవస్థాన కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్య హరగోపాల్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, వాడపల్లి శ్రీనివాస్, ఉమశంకర్, పవన్ కుమార్, వేదవతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ చండిక పరమేశ్వరి దేవిగా

# అవతారంలో దుర్గ భవాని మాత







కీసర,మేజర్ న్యూస్, ( సెప్టెంబర్ 24):

కీసర గ్రామ కల్యాణ మండపంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా భవాని అమ్మవారు 7వరోజు శ్రీ చండిక పరమేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారి విగ్రహంను నవరాత్రత్రోత్సవల్లో భాగంగా దాతగా ముందుకువచ్చిన కానుకుర్తి కృష్ణ ఉన్నారు. ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు వైద్యులు చక్రవర్తి దంపతులు, ఆర్ అండ్ బి ఉద్యోగి ధనరాజ్ నిర్వహించారు. మండపం పర్యవేక్షకులు బెలిదే రమేష్ గుప్త సౌజన్యంలో గ్రామస్థులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవ రాత్రుల్లో భాగంగా కీసర కల్యాణ మండపంలోని అమ్మవారిని శ్రీ చండిక పరమేశ్వరి దేవిగా అవతార మెత్తించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని గ్రామ పురోహితులు బబ్లు తెలియచేశారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు

**● ఎస్ఐ రమేష్ కుమార్**





కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో ఆదివారం సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్ గ్రామంలో మన్‌కీ బాత్ వీక్షణ

"గ్రామస్తులతో కలిసి పాల్గొన్న బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు" "అక్టోబర్ 2న ఖాదీ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు"

"భగత్‌సింగ్, లతా మంగేష్కర్ జయంతులను స్మరించిన ప్రధాని..జీఎస్టీ తగ్గింపుతో మధ్యతరగతికి ఊరట"



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్‌పూర్ గ్రామంలో మన్ కీ బాత్ 126వ ఎపిసోడ్‌ను ఘనంగా వీక్షించారు. కార్పొరేషన్ మన్ కీ బాత్ కన్వీనర్ ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు గ్రామస్తులు, పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతినుద్దేశించి ప్రసంగిస్తూ, గొప్ప విప్లవకారుడు భగత్‌సింగ్, దిగ్గజ గాయని లతా మంగేష్కర్ జయంతి సందర్భంగా వారిని స్మరించారు. అలాగే సెప్టెంబర్ 22 నుండి దేశవ్యాప్తంగా కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులు అమల్లోకి వచ్చాయని, దీని వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. రానున్న అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా ప్రతి భారతీయుడు ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేసి స్వదేశీ ఉత్పత్తులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, గుండె నాగార్జున, ఎన్ను యాదిరెడ్డి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కళ్లెం మురళీధర్ రెడ్డి, మంగపతి నాయక్, నరసింహ, హనుమంత్ రెడ్డి, వరికుప్పల మల్లేష్, వరికుప్పల రవి, లక్ష్మయ్య, కొంతం మధుసూదన్ రెడ్డి, వినోద్, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, పవన్ కుమార్, పటేల్‌తో పాటు అనేక మంది గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# సాయినగర్ హనుమాన్ ఆలయం ముందు కొత్తగా నిర్మించిన షెడ్ ప్రారంభం

-"అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి"

- "విఠల రుక్మిణి ప్రత్యేక పూజల్లో భక్తులతో కలిసి పాల్గొన్న నాయకులు"





బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): సాయి నగర్ కాలనీలో హనుమాన్ టెంపుల్ ముందు నూతనంగా షెడ్డు ప్రారంభం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ సాయినగర్ కాలనీలో హనుమాన్ దేవాలయం ముందు నూతనంగా నిర్మించిన షెడ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన విఠల రుక్మిణి ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులతో కలిసి దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివ కుమార్, గిరి ముదిరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు విజయ్ యాదవ్, ఉత్తమ్, రాజు, రాజ్ కుమార్, రుద్ర, యతి రాజ్, సురేష్ గౌడ్ పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపకులు తల్లిదండ్రులతో సమావేశం

-"విద్యార్థుల విద్యా ప్రగతి, భవిష్యత్ అవకాశాలపై చర్చించిన ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు" -"తల్లిదండ్రుల భాగస్వామ్యమే విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పునాది - ప్రిన్సిపాల్ ఎస్. రామకృష్ణ"





బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో తల్లిదండ్రుల సమావేశం (పీ టీ ఎం) శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల హాజరు, అభ్యాసం, ప్రవర్తనతో పాటు విద్యా ఫలితాలపై తల్లిదండ్రులకు సమగ్ర సమాచారం అందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ..తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక సమన్వయంతో ముందుకు వెళితేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. తల్లిదండ్రుల చురుకైన భాగస్వామ్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలమవుతుందిని పేర్కొన్నారు.
సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థుల లోపాలు, మెరుగుపరచాల్సిన అంశాలను వివరించగా, తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. చివరగా, విద్యార్థుల శ్రేయస్సు కోసం పాఠశాల%-%తల్లిదండ్రుల అనుబంధం మరింత బలపడాలని కోరారు.

# మోహినిగా శారదాంబ

నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంటలోని శంకరమ ఠంలో శ్రీ శారదా శరన్న వరాత్రి మహో త్సవాలు నేత్రపర్వంగా జరుగు తున్నాయి.
ఆదివారం శారదాంబ మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.
సాయంత్రం బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం దేవి భాగవతం పై ప్రవచన కార్యక్రమాన్ని కొనసాగించారు.అనంతరం వేనువాద్య కచేరీ శ్రవణానందంగా జరిగింది.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, బ్రాంచ్ హెడ్ గోరుగంతు రవి, పలువురు సంగీత సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నల్లకుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఓనమ్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : బీహెచ్ఈఎల్ లోని అన్నపూర్ణ ఆడిటోరియం వేదికగా ఓనమ్ పండుగను పురస్కరించుకుని నాయిర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనమ్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం పాతాళ లోకం నుంచి తన ప్రజలను సందర్శించడానికి వచ్చే పురాణ చక్రవర్తి మహాబలికి స్వాగతం పలుకుతూ ఓనమ్ వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పండుగ కేరళ ప్రజల సంస్కృతి, ఐక్యత, దయ, కృతజ్ఞత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఓనమ్ పండుగలో ప్రధానమైన చివరి రోజు తిరువోనం నాడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓనసాధ్య విందులో పాల్గొంటారని, ఈ పండుగ కేరళ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు.

## జిల్లేడు- చౌదరి గూడెం మండల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:28): చౌదరి గూడెం మండల ము లోని ఎం పి టి సి, సర్పంచుల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి అని స్థానిక ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని ఎం పి టి సి స్థానాలు 9. స్థానాలకు గాను 1. ఎది ర ఎస్ టి, 2. గుంజాల్పహడు. ఎస్ సి. జనరల్,3. ఇంద్రా నగర్ ఎస్ సి. మహిళా, 4.తుమ్మల పల్లి . బి సి. 5.జిల్లేడు బి సి. మహిళా,6. పద్మా రం బి సి. మహిళా,7. పెద్ద ఎలికీ చర్ల బి సి. 8. వీరన్న పెట్ జనరల్ మహిళా. 9. చెగి రెడ్డి ఘనపూర్ జనరల్ గా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి అని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.
సర్పంచుల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి..
జిల్లేడు. బి సి. మహిళా, చౌదరి గూడెం. జనరల్ మహిళా, పద్మా రం. బి సి. జనరల్, ఎల్కా గూడెం. బీ సీ. జనరల్, వీరన్న పెట్. జనరల్ మహిళా, పెద్ద ఏలికీ చర్ల. ఎస్ సి. మహిళా, చింతకుంట తండా. ఎస్ టి. మహిళా, చెగీ రెడ్డి ఘనపూర్. బి సి. జనరల్, జాకరం. జనరల్. , పిర్జపూర్. జనరల్, ముస్టిపల్లి. బి సి జనరల్, ఎది ర. బీ సీ మహిళా, కాసుల బాద్. ఎస్ టి. జనరల్., వాచ్యా తండా. జనరల్., రావి ర్యాల., బీ సీ. జనరల్., గుట్టం పల్లి. ఎస్ సి. జనరల్, ఇంద్రా నగర్. బీ సీ మహిళా, దర్మ్యతండా. ఎస్ టి. జనరల్, తుంపల్లి. జనరల్, వనం పల్లి. ఎస్ సి. మహిళా., తుమ్మల పల్లి బి సి. మహిళా., లచ్చం పేట జనరల్, గుంజా ల్ పహాడ్. ఎస్ సి జనరల్ గా రిజర్వేషన్లు చేయడం జరిగింది అని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## అనుషా రెడ్డి గ్రూప్-1లో ర్యాంక్ డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం

-"బి ఎం సి లో ఆర్ ఐ గా చేసిన, తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి" -"కష్టపడి సాధించిన విజయానికి శుభాకాంక్షలు.. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్ష"



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆర్‌ఐగా విధులు నిర్వహించిన అనుషా రెడ్డి ప్రతిష్టాత్మక గ్రూప్%-%1 పరీక్షల్లో ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెను హయత్‌నగర్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ఆమె కృషి, పట్టుదల అందరికీ ఆదర్శమని ప్రశంసించారు. యువతకు ప్రేరణగా నిలిచే ఈ విజయంతో అనుషా రెడ్డి సమాజ సేవలో మరింత ఉన్నత స్థానంలో నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాకిస్తాన్‌తో భారత్ క్రికెట్ మ్యాచ్ అనుమతించడం సరికాదు- డాక్టర్ డిద్ది సుధాకర్

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రధాని మోదీ పాకిస్తాన్ తో భారత్ క్రికెట్ మ్యాచ్ ను అనుమతించడం దేశ ప్రజలను అవమానించిండామే అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వినర్ డాక్టర్ డిద్ది సుధాకర్ మండిపడ్డారు. హైదరాబాద్ సుందరయ్య పార్క్ వద్ద పాకిస్తాన్ తో భారత్ క్రికెట్ మ్యాచ్ ను కేంద్ర ప్రభుత్వం అనుమతించదాన్ని నిరసిస్తూ ఆప్ ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మన దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సాహస్తున్న పాకిస్తాన్ ను ప్రధాని మోదీ ఎందుకు వెనుకేస్తూ వస్తున్నాడని ప్రశ్నించారు. భారత్ పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ లను నిషేదించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో అప్ రాష్ట్ర నేతలు ఎండి మజీద్. యెహాసన్. శబాజ్. అజీమ్ బేగ్. రాకేష్ రెడ్డి. రాకేష్ సింగ్. జావీద్ షరీఫ్. మౌనిక. లియకత్ తదితరులు పాల్గొన్నారు

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తితో ఘనంగా జరుపుకోవాలి : వంశీముదిరాజ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నేత వంశీ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని షఫీనగర్, మహత్మగాంధీ నగర్ లలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలనను బీఆర్ఎస్ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వంశీ ముదిరాజ్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అమ్మ వారి భక్తులకు, మౌలాలి డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్ష లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, బాలస్వామి, రామకృష్ణ, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

## గాయని వీణ ఆధ్వర్యంలో ఘనంగా... అమ్మవారి పూజ, భజన, అన్నప్రసాదం



మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):
మేడ్చల్ పట్టణంలో నవరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. పట్టణంలో అనేక మంది భక్తులు మాలధరణ స్వీకరించి అమ్మవారి కరుణా కృప కోసం నిత్యం ఆరాధనలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీలో జర్నలిస్ట్ నవీన్ మాత ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ జనపథ గాయని వీణ భవాని శంకర్ బృందం ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గాయని వీణ మాట్లాడుతూ, "అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని" అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. పూజా కార్యక్రమంలో వీణ కుటుంబ సభ్యులు, ప్రమీల, నరేష్ కుమార్, ఝాన్సీ రాణి, నాగరాజు, అనుకి, వియన్, శరన్ తేజ్, శరన్ జీత్, గాయకుడు రమేశ్, విజ్జు (విజయ్), రవీందర్ రెడ్డి, నర్సింగ్ ముదిరాజ్, అనిల్, ఆనంద్, అఖిల్, ముక్కెర మురళి కృష్ణ, వెంకీతో పాటు భవాని మాలదారులు, స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలు ప్రజలందరిని ఏకం చేస్తాయి: మన్నే రాజు



మేడ్చల్,జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీలో జై దుర్గ భవాని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది.
ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు మాట్లాడుతూ, "దసరా వంటి ఉత్సవాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను పెంపొందిస్తాయి. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి" అని అన్నారు. కార్యక్రమంలో 129వ డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకుడు లక్మన్ పాల్గొన్నారు. అసోసియేషన్ సభ్యులు వెంకటస్వామి, పాల యాదగిరి, శ్రీనివాస్, తుఫాన్, దొరబాబు, పద్మశాలి శ్రీనివాస్ తదితరులు ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు.

## దోమ మండల జడ్పీటీసీ స్థానం బీసీ మహిళాకు ఇవ్వటం సంతోషకరం

● కోడంగల్ రజిత గౌడ్



దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):
దోమ మండలం జడ్పీటీసీ స్థానం బీసీ మహిళా కు కేటాయించడం సంతోషకరమని కోడంగల్ రజిత గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.
తమ కుటుంబం నాలుగు సంవత్సరాల నుంచి గ్రామం లో అనేక సేవా,సామాజిక కార్యక్రమాలు చేశామని ఇంకాము ను ముందు కూడా ఎలాంటి సేవ కార్యక్రమాలు ఐన తమ స్వంతంగా చేయడంజరుగుతుదాన్నారు. కావున పార్టీ కి ఎనలేని సేవ చేసి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి గెలుపుకు నాలుగు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థి గా బరిలో ఉన్న సమయంలో ఆయన గెలుపుకు తమ కుటుంబ సభ్యులు ఎంతో కృషి చెయ్యడం జరిగిందన్నారు.
అందుకు గాను ఈ సారి జరగబోయే దోమ మండల జడ్పీటీసీ ఎలెక్షన్‌లో తమకు జడ్పీటీసీ టికెట్ కాంగ్రెస్ పార్టీ తరుపున అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
తమ కోరికను మన్నించి తమకు అవకాశం కల్పిస్తే అత్యధిక మెజారిటీ తో గెలిచి పార్టీ కి సేవ చేస్తానని ఆమె తెలిపారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

● ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ కట్ట ప్రభాకర్



మోమిన్ పేట్, మేజర్ న్యూస్( సెప్టెంబర్28):వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ పాలమూర్ విభాగ్ భౌద్దిక్ ప్రముఖ్ కట్ట ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మోమిన్ పేట్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మాణిక్ ప్రభు మందిర్ దగ్గర ఆర్యవైశ్య మండపం లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు.హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంరాది రాంరెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)** కుల్కచర్ల మండల శివారు లోని కొలువైన శ్రీ కాళికాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారు మహాచండి మాత రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా కుల్కచర్ల గ్రామానికి చెందిన వడ్ల రాజశేఖర్ చారి కుటుంబం ఆలయంలోని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి చండీ హెూమం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పతంజలి రమేష్ ఆచార్యులు, రాఘవేందర్ చారి, భక్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం..

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో మెరుగైన చికిత్స కోసం అందిస్తున్న సిఎం సహాయ నిధులు సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు సున్నాల రమేష్, మోర మొగులయ్య, యాదమ్మ లకు ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, గిరిజన నాయకుడు రవిందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

● అగ్గనూర్‌లో 7వ రోజు శ్రీమహాచండీ దేవి అవతారంలో అమ్మవారు



యాలాల ,మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 28) :
మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో 7వ రోజు శ్రీమహాచండీ దేవి అవతారంలో అమ్మవారుని గ్రామస్తులు దర్శించుకున్నారు.అర్చకులు రాఘవేందర్ కౌశిక్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం దుర్గామాత మండపంలో గ్రామస్తులు దర్శించుకుని అమ్మవారికి పూజలు చేశారు.దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,పాడి పంటలు సంమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖ:సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవి నవరాత్రి ఉత్సవా కమిటీ అగ్గనూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.